తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 10.07.2025 | సంపుటి :11 సంచిక : 352 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698







## చైనా జలయుద్ధం..

**చైనా ప్రాజెక్టు ఓ 'వాటర్ బాంబు'**

**అరుణాచల్ ముఖ్యమంత్రి ఆందోళన**

న్యూఢిల్లీ(జనంసాక్షి):చైనా నిర్మించ తలపెట్టిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుపై మన సరిహద్దు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ మరోసారి ఇదే అంశంపై స్పందించారు. ఆ మెగా డ్యామ్ ఒక వాటర్ బాంబ్ అని, అస్తిత్వానికి ముప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. మిగతా 2లో..




## ఆధార్ తొలి గుర్తింపు కాదు

**స్పష్టం చేసిన ఉడాయ్**

**క్యూఆర్ కోడ్ సాయంతో నకిలీ ఆధార్ కార్డులను గుర్తించవచ్చు**

**ఫేక్ కార్డుల సృష్టిని కట్టడి చేసే మార్గాలు అన్వేషిస్తున్నామని వెల్లడి**

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం బిహార్‌లోని రాజకీయ వర్గాల్లో కాక రేపుతోంది.త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆమోదయోగ్యమైన గుర్తింపు పత్రాల జాబితా నుంచి ఆధార్ ను మినహాయించాలనే అంశంపై వివాదం కొనసాగుతోంది. మిగతా 2లో..

# సభకు రండి చర్చిద్దాం

**మీ గౌరవానికి భంగం కలగకుండా సభానాయకుడిగా హామీ ఇస్తున్నా**

**కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణశాసనం**

*సభానాయకుడిగా నేను హామీ ఇస్తున్నాను. ఎలాంటి గందరగోళం లేకుండా సభ నిర్వహిస్తాం. ప్రశాంత వాతావరణంలో అర్థవంతమైన చర్చ నిర్వహిద్దాం. చంద్రశేఖర్‌రావు మీరు అసెంబ్లీకి రండి. కేసీఆర్ ఆరోగ్యం బావుండాలి. ఆయన ప్రజాజీవితంలో ఉండాలి. కేసీఆర్ ప్రజలకు ఉపయోగ పడాలని నేను అంటున్నాను. ఎర్రవల్లికి మంత్రుల బృందాన్ని పంపిస్తాను. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదాం. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. కాదు కూడదని అంటే నేను కూడా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వస్తా."*

*– సీఎం రేవంత్ రెడ్డి,*




- జగన్‌తో దోస్తీ కట్టి తెలంగాణకు తీరని నష్టం చేశారు
- కృష్ణా జలాలను ఏపీ రాయలసీమకు తరలిస్తోంది
- ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే ఇప్పుడు తక్కువ ధరకు మనకు విద్యుత్ దక్కేది
- సీమాంధ్ర పాలకుల కంటే కేసీఆర్ తెలంగాణకు వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం చేశారు
- కేసీఆర్, మా పాలనలో నిర్ణయాలపై చర్చిద్దాం
- వీధి బాగోతాల్లా కల్వకుంట్ల కుటుంబం గొడవలు
- కృష్ణా జలాల అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు."బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు మిగతా 2లో..

## ఏపీకి మేలు చేసేలా కేసీఆర్ కుట్రలు

- పదేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తి చేసుంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేది
- అపెక్స్ కౌన్సిల్ భేటీ కుట్రపూరితంగా వాయిదా
- పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి నీళ్లు భారీగా తరలించుకుపోతున్నారు
- రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం,నాగర్జునసాగర్‌ల ఆయకట్టు ఏడారిగా మారే ప్రమాదం..
- పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ వివరణ



హైదరాబాద్(జనంసాక్షి): 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల మిగతా 2లో..

**కల్తీకల్లు కాటుకు..**

## ఐదుగురు నిరుపేదలు మృతి

**ఊహించని విషాదంగా మారిన ఘటన**

**రోజురోజుకూ పెరుగుతున్న మృతుల సంఖ్య**



**ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్**

**కల్లు తాయారీదారులను వదిలేదిలేదు**

**ఆస్పత్రిలో బాధితులకు మంత్రి జూపల్లి పరామర్శ**

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలన్న ఎంపీ ఈటెల రాజేందర్**

హైదరాబాద్(జనంసాక్షి):కూకట్‌పల్లి పరిధిలో కలకలం రేపిన కల్తీ కల్లు మహమ్మారి ఊహించని విషాదంగా మారింది. కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకి పెరిగింది. కల్లు కాంపౌండ్‌లో కల్తీ కల్లు తాగి మొత్తంగా 31మంది అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వీరిలో పలువురు నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతుండగా.. కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తొలుత దీని ప్రభావం సాధారణంగానే భావించినా అనూహ్యంగా మృతులు, బాధితుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో మంగళవారం స్వరూప అనే మహిళ మృతి చెందగా.. బుధవారం సీతారాం, చాకలి బొజ్జయ్య, నారాయణమ్మ మిగతా 2లో..

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- కార్పోరేట్ కంపెనీలకు దాసోహం
- మోడీ తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం
- సింగరేణిలో కార్మికుల సమ్మె




భారత్ బంద్‌లో భాగంగా సింగరేణిలో కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో నిర్మానుష్యంగా మారిన భూగర్భ గని ప్రాంతం

న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్రప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ–యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ మిగతా 2లో..



కూలి బ్రిడ్జీ(వృత్తంలో)

కింద నీటిలో పడ్డ వాహనాలు.. తమను రక్షించాలని బాధితుల వేడుకోలు..



## గుజరాత్‌లో నదిలో కూలిన వంతెన

**నీటిలో పడ్డ వాహనాలు**

**9 మంది మృతి.. పలువురు గల్లంతు**

- క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- గుజరాత్‌లోని వడోదరలో చోటుచేసుకున్న ఘటన
- ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం

అహ్మదాబాద్(జనంసాక్షి):వంతెన కుప్పకూలడంతో వాహనాలు నదిలో పడిపోయిన ఘటన గుజరాత్‌లోని వడోదరలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం పద్రా వద్ద మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెనలోని కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో దానిపై వెళ్తున్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు సహా పలు వాహనాలు నదిలో పడిపోవడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు వాహనాల నుంచి ఇప్పటివరకు నలుగురిని రక్షించారని.. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే మిగతా 2లో..

**డబులింజన్ సర్కారు రాష్ట్రాల్లో వంతెనలు**

## కూలుతునే ఉన్నాయి

**ఎన్డీఎస్ఏ లేదా వేరే సంస్థలు విచారణ చేస్తాయని ఆశిస్తున్నా..: కేటీఆర్**

హైదరాబాద్(జనంసాక్షి): గుజరాత్‌లో వంతెన కూలిన ఘటనపై 'ఎక్స్' వేదికగా భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. "డబుల్ ఇంజిన్ గుజరాత్ నమూనాకు మరో అద్భుతమైన ఉదాహరణ.మోర్బీ వంతెన కూలి 140 మందికిపైగా మిగతా 2లో..



## తెలంగాణకు ఎరువుల కొరత లేకుండా సహకరిస్తాం

**అవసరమైన యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం**

**ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన**

న్యూఢిల్లీ(జనంసాక్షి):యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024–25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. మిగతా 9లో..

## రాజస్థాన్‌లో కుప్పకూలిన యుద్ధ విమానం

**ఘటనలో ఇద్దరు పైలట్లు మృతి**

జైపూర్(జనంసాక్షి):భారత వాయుసేనకు చెందిన జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయింది. రాజస్థాన్‌లోని చురు జిల్లాకు చెందిన భనుడా గ్రామ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుందని రక్షణ వర్గాలు వెల్లడించాయి.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు.

మిగతా 2లో..





## మహారాష్ట్ర తరహాలో బిహార్‌లోనూ ఓట్ల దొంగిలింపు

- ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుట్ర
- తమకు అనుకూలమైన వారినే జాబితాలో చేర్చుకుంటున్నారు
- రాహుల్ గాంధీ

పాట్నా(జనంసాక్షి):బిహార్‌లో ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో నీతీశ్‌కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన 'బిహార్ బంద్'లో రాహుల్ మిగతా 2లో..

## కాపర్ దిగుమతిపై 50 శాతం సుంకం

**దేశీయ ఉత్పత్తి పెంచేలా ట్రంప్ ప్రణాళికలు**



వాషింగ్టన్(జనంసాక్షి):ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికాలు, పవర్ గ్రిడ్లలో విరివిగా ఉపయోగించే కాపర్ దేశీయ ఉత్పత్తిని పెంచేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. యూఎస్ దిగుమతి చేసుకునే కాపర్‌పై 50 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ట్రంప్ కేబినెట్ సమావేశంలో వివరాలు వెల్లడించారు. టారిఫ్ రేటును ప్రకటించినప్పటికీ, ఇది ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారో మాత్రం తెలియజేయలేదు.ఉక్కు, అల్యూమినియం, ఆటో విడిభాగాలపై ఇదే విధమైన సుంకాలను ఇప్పటికే విధించారు. ట్రంప్ వ్యాఖ్యల తర్వాత కాపర్ ధరలు రికార్డు గరిష్టాలకు పెరిగాయి. కమోడిటీ ఎక్స్ఛేంజీ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ పౌండ్‌కు 10% పైగా పెరిగి 5.8955 డాలర్లకు చేరుకుంది. దిగుమతి సుంకం వల్ల యూఎస్‌లోని చిన్న పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయనే అంచనాలతో యూఎస్ కాపర్ ఉత్పత్తిదారు ఫ్రీపోర్ట్ మెక్మోరాన్ షేర్లు 5% పెరిగాయి. అమెరికా ప్రస్తుతం తన కాపర్ వినియోగంలో దాదాపు సగం దిగుమతి మిగతా 2లో..

## భారీగా తగ్గిన విద్యార్థి వీసాలు..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారతీయ విద్యార్థులు ఈసారి సీజన్ ప్రారంభంలో చాలా తక్కువ సంఖ్యలో అమెరికా వీసాలు తీసుకొన్నారు. అమెరికా విదేశాంగశాఖ డేటా ఈ విషయాన్ని ెల్లడిస్తోంది.గతేడాది మార్చి–మే మధ్య సీజన్‌తో పోలిస్తే ఈయేడాది 27శాతం తగ్గాయి. వాస్తవానికి కొవిడ్ సీజన్‌లో కన్నా ఇవి తక్కువ కావడం గమనార్హం.ఆగస్ట్/సెప్టెంబర్ మధ్య సెమిస్టర్ ఉండటంతో సాధారణంగా విద్యార్థి వీసాలకు సంబంధించి మార్చి–జులై మధ్య సీజన్ చాలా బిజీగా ఉంటుంది. కానీ, ఈ ఏడాది మాత్రం మార్చి–మే మిగతా 2లో..



## ఆ 8 మంది కాలి బూడిదై ఉంటారు

**సిగాచీ ఘటనలో ఆచూకీ లేని వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు**

**భాధిత కుటుంబాలకు సమాచారం**

హైదరాబాద్(జనంసాక్షి):సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. మిగతా 2లో..

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

కార్పొరేట్ కంపెనీలకు దాసోహం

కార్మికులను బానిసలుగా మార్చి వారి హక్కులను హరించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ చట్టాలను అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఏపీ ఐ ఎల్ టి డి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేపట్టిన ఏపీ ఫెడరేషన్ సిఐటియు, టి ఎన్ టి యు సి, ఐఎన్ టియుసి, వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు ఐక్యంగా స్వచ్ఛందంగా కలసి సమ్మెలో పాల్గొని చీరాల ఐటిసి వద్ద చేపట్టిన సమ్మెను విజయవంతం చేశారు. కార్మికులు సమ్మె ప్రభావంతో చీరాలలో ఐటిసి కంపెనీ మూతపడింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోర్సు అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుంది అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను హరించి వాటిని నాలుగు చట్టాలుగా మార్చారు అన్నారు. యజమానులకు లాభాలు కలిగించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకువస్తుందని ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలన్నారు. వంద సంవత్సరాల క్రితం కార్మిక సంఘాలు లేకపోయినప్పటికీ సమ్మె హక్కుతోపాటు- ఎనిమిది గంటల పని దినం సాధించగలిగాం అని అయితే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు. ఈ కోడ్ల అమలుతో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతారు అన్నారు. స్వాతంత్ర్యం రాకముందే కార్మికులు విదేశీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు.కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. అనంతరం ఐటిసి వద్ద కార్మికులు ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు, ఏపీ ఫెడరేషన్ సిఐటియు,టిఎన్ టియుసి,ఐఎన్ టియుసి,వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

సింగరేణిలో సమ్మెకు దిగిన కార్మికులు

నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యల్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి పరిధిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గనుల్లో స్వచ్ఛందంగా విధులు బహిష్కరించారు. మందమర్రిలోనూ సింగరేణి కార్మికులు విధులకు వెళ్లలేదు. కేకే-5 గనిపై ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికలు సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మక చట్టాలను బలోపేత చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో సంస్థకు రూ.76 కోట్ల నష్టం వాటిల్లిందని సమాచారం. సింగరేణి సమ్మె కారణంగా గనుల్లో ఉత్పత్తి నిలిచి పోయింది.

# భారీగా తగ్గిన విద్యార్థి వీసాలు..!

మధ్యలో భారతీయ విద్యార్థులకు కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. కొవిడ్ తర్వాత ప్రయాణాలు పునఃప్రారంభించిన 2022లో ఇదే సీజన్‌లో 10,894గా నమోదయ్యాయి. ఇక 2023లో 14,987, 2024లో 13,478 జారీ అయ్యాయి.వాస్తవానికి 2023-2024 సంవత్సరానికి విద్యాభ్యాసం కోసం అమెరికాకు వచ్చిన వారిలో భారతీయులు అగ్రస్థానంలో ఉన్నారు. గతంలో చైనీయులు టాప్‌లో ఉండగా.. వారిని మనవాళ్లు దాటేశారు. ఈ విషయం ఓపెన్ డోర్స్-2024 డేటా వెల్లడిస్తోంది.ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌పై ట్రంప్ కార్యవర్గం చర్యలకు ఉపక్రమించడం, పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల వీసాలు రద్దు చేయడం వంటి చర్యలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. అక్కడ చర్యలను ఎదుర్కొన్నవారిలో భారత విద్యార్థులు కూడా ఉండటం గమనార్హం. దీనికితోడు మే 27-జూన్ 18 వరకు కఠినమైన సోషల్ మీడియా వెట్టింగ్ ప్రక్రియ కోసం రెండు వారాలు వీసా అప్లికేషన్లను నిలిపివేయడం సంఖ్య తగ్గడానికి కారణం అయ్యాయి.తాజాగా అమెరికా దౌత్య కార్యాలయ ప్రతినిధి మాట్లాడుతూ "మా జాతీయ భద్రత, ప్రజల రక్షణకు వీసా జారీ ప్రక్రియ కీలకం. దరఖాస్తుదారులు వీలైనంత త్వరగా అప్లై చేసుకోవాలి. మా ఓవర్సీస్ పోస్టులు నాన్ ఇమిగ్రెంట్ వీసాల షెడ్యూలింగ్‌ను మొదలుపెట్టాయి. అభ్యర్థులు ఆయా దౌత్య కార్యాలయాల్లో అపాయింట్‌మెంట్లను వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోవాలి. అమెరికాకు వారి నుంచి ఎటువంటి ఇబ్బంది లేదన్న విషయాన్ని ధ్రువీకరించుకొనేందుకు వీసా దరఖాస్తులకు పూర్తిగా వెట్టింగ్ ప్రక్రియను పూర్తి చేయడంపైనే పని చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

## మహారాష్ట్ర తరహాలో బిహార్‌లోనూ
# ఓట్ల దొంగిలింపు



ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభకు, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు. కానీ అనుకోనివిధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో భాజపా గెలుపొందిందని ఆరోపించారు. బిహార్‌లోనూ అదే కుట్ర పన్నుతున్నారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తాము ఓటర్ల జాబితా అడిగినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటివరకు దానిని తమకు అందించలేదని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్.. తన బాధ్యతలు మరిచి భాజపా సూచనల మేరకు పని చేస్తోందని విమర్శలు గుప్పించారు.ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న బిహార్ బంద్‌పై భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బిహార్ ప్రభుత్వంలో ఎలాంటి తప్పులు చూపించడానికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారని భాజపా నేత షానవాజ్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బిహార్ బంద్ ముసుగులో వారు చేస్తున్న గూండాయిజాన్ని రాష్ట్ర ప్రజలు స్వయంగా చూస్తున్నారన్నారు. భారత పౌరులు మాత్రమే రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలనే ఆలోచనతో మాత్రమే ఈసీ ఓటర్ల జాబితాలను సవరిస్తుందన్నారు.



# సభకు రండి చర్చిద్దాం..



తరలించుకోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. నగరంలో ఏపీ ప్రజలు 20 శాతం వరకూ ఉన్నారు. హైదరాబాద్‌కు ఉమ్మడి జలాల నుంచి తాగునీరిచ్చేలా కేసీఆర్ చర్చించాల్సింది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేది. ఉమ్మడి ఏపీలో సీమాంధ్ర పాలకులు చేసిన అన్యాయానికి వెయ్యి రెట్లు కేసీఆర్ ద్రోహం చేశారు. సీమాంధ్ర పాలకులకు ఒక కొరడా దెబ్బ కొడితే.. కేసీఆర్‌ను వెయ్యి దెబ్బలు కొట్టాలి. గతంలో పాలమూరు-రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి తగ్గించారు. ఏపీ 10 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టీఎంసీకి తగ్గించారు. ఏడాదికి కిలోమీటర్ టన్నెల్ పూర్తిచేసి ఉంటే ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేది. గతంలో వెయ్యికోట్ల ప్రాజెక్టు అంచనా రూ.3వేల కోట్లకు పెరిగింది. 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్ఎల్‌బీసీని పక్కన పెట్టారు. కృష్ణా జలాలను దారి దోపిడీ చేసే అవకాశం ఏపీకి ఆయనే ఇచ్చారు.కేసీఆర్ పాలనలో నిర్ణయాలు, మా పాలనలో నిర్ణయాలపై చర్చిద్దాం. వీధుల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చిద్దామన్నా. దయచేసి నన్ను క్లబ్బులు, పబ్బులకు పిలవొద్దు.. నేను రాను. కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తాం. స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా అసెంబ్లీకి ఆహ్వానిస్తాం. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా.. ఎలాంటి గందరగోళం లేకుండా సభ నిర్వహిస్తాం. ప్రశాంత వాతావరణంలో అర్థవంతమైన చర్చ నిర్వహిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ఆయన ఆరోగ్యంగా ప్రజాజీవితంలో ఉండాలి. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చపెడదాం. అక్కడ మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. నాకేమీ భేషజాలు లేవు.. కేసీఆర్ నాకంటే చాలా సీనియర్. నేను కూడా రావాలని ఆయన కోరుకుంటే తప్పకుండా వెళ్తా. ఫామ్‌హౌస్‌లో భేటీకి కేసీఆర్ తేదీ నిర్ణయించి చెప్పాలి. ఎర్రవల్లికి మంత్రుల బృందాన్ని పంపిస్తా. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా అక్కడే చర్చిద్దాం. నేపాల్‌లో ఓ యువరాజు కుటుంబంలో అందర్నీ చంపి రాజయ్యాడు. కేసీఆర్ కుటుంబంలో సమస్య ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలి. కులపెద్దలు, పెద్ద మనుషులతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. కేసీఆర్ కుటుంబ గొడవలు వీధి బాగోతాల్లా ఉన్నాయి. బావ, బావమరిది, చెల్లి గొడవలను జనం గమనిస్తున్నారు" అని అన్నారు.

# ఏపీకి మేలు చేసేలా కేసీఆర్ కుట్ర

నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రైబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేది.ఏపీ సామర్థ్యాన్ని పెంచుకుందిఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుంది.2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటుంది. నాగార్జునసాగర్ ఆయకట్టు పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ టెండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీకి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ టెండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# చైనా జలయుద్ధం

"సమస్య ఏమిటంటే చైనాను విశ్వసించలేం. వారు ఏం చేస్తారో తెలియదు. చైనా నుంచి వచ్చే సైనికపరమైన ముప్పును పక్కనపెడితే.. ఇది అన్నింటికంటే పెద్ద సమస్య అని నాకు అనిపిస్తోంది. ఇది అస్తిత్వ ముప్పును కలిగిస్తుంది. ఈ డ్యామ్‌ను చైనా వాటర్ బాంబ్‌గా కూడా ఉపయోగించవచ్చు. నీటి పంపకాల ఒప్పందాలపై చైనా సంతకాలు చేసి ఉంటే.. ఈ ప్రాజెక్టు ఒక వరం. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బంగ్లాదేశ్‌లో వేసవి వరదలను నిరోధించే అవకాశం ఉంటుంది. కానీ ఆ దేశం ఎలాంటి సంతకాలు చేయలేదు. ఆ డ్యామ్ నిర్మిస్తే.. వారు ఒక్కసారిగా నీటిని విడుదల చేయొచ్చు. దాంతో సియాంగ్ ప్రాంతమంతా ధ్వంసమవుతుంది. ఆ డ్యామ్ పూర్తయితే మన సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోవచ్చు. అసలు ఆ దేశం ఈ ప్రాజెక్టు గురించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదు'' అని సీఎం పేర్కొన్నారు.నది అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో నదిపై నిర్మించనున్న ఈ ప్రాజెక్టుపై దిగువ పరీవాహక దేశాలైన భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భూమిపై ఇప్పటి వరకూ నిర్మితమైన ప్రాజెక్టులన్నిటి కంటే పెద్దదైన దీని నిర్మాణ వ్యయం 137 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత చైనాల మధ్య కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం ఎగువనున్న చైనా బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రలాజికల్) సమాచారాన్ని దిగువనున్న భారత్‌తో పంచుకోవాల్సి ఉంది. కానీ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన దరిమిలా చైనా ఆ సమాచారాన్ని భారత్‌తో పంచుకోవడంలేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై తొలిసారిగా 2002లో ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2008, 2013, 2018లో నాటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేశారు. చివరిసారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం కుదరలేదు.ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం భారత్‌ను కలవరపెడుతోంది. ఒక వేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేస్తే భారత్‌కు అపార నష్టం కలిగే అవకాశముంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. దీంతో అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే.. దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చైనా నిర్మించదలచుకున్న ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒక వేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిని చైనా 'వాటర్ బాంబ్'గా (ఒకేసారి విడుదలచేసిన దిగువ ప్రాంతాలను ముంచివేయడం) ప్రయోగించే ప్రమాదం ఉంది.

# ఆధార్ ఎప్పుడూ తొలి గుర్తింపు కాదు

ఈ నేపథ్యంలో భారత విశిష్ట ప్రాధికార గుర్తింపు సంస్థ సీఈవో భువనేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆధార్ ఎప్పుడూ తొలి గుర్తింపు కాదని ఉడాయ్ సీఈవో భువనేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో ఆయన మాట్లాడారు. ఫేక్ ఆధార్ కార్డుల సృష్టిని కట్టడి చేసే మార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్ సాయంతో నకిలీ ఆధార్ కార్డులను గుర్తించవచ్చని వెల్లడించారు. "అన్ని కొత్త ఆధార్‌కార్డులపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఉడాయ్ రూపొందించిన ఆధార్ క్యూఆర్ స్కానర్ యాప్ ద్వారా స్కాన్ చేసి.. వివరాలను సరిపోల్చుకోవచ్చు. ఒకవేళ ఫేక్ ఆధార్ కార్డులు ఎవరైనా తయారుచేస్తే.. ఈ యాప్ ద్వారా వాటిని చెక్ చేసి అడ్డుకోవచ్చు" అని ఆయన తెలిపారు.ఇక కొత్త ఆధార్ యాప్ అభివృద్ధి తుది దశలో ఉందని ఉడాయ్ చీఫ్ భువనేశ్ కుమార్ వెల్లడించారు. "కొత్త ఆధార్ యాప్ తుది దశలో ఉంది. దీనికి సంబంధించి డెమో కూడా పూర్తయ్యింది. ఆధార్ నంబర్ హోల్డర్ సమ్మతితో గుర్తింపును డిజిటల్‌గా సజావుగా పంచుకునేందుకు ఈ యాప్ అనుమతిస్తుంది" అని ఆయన తెలిపారు. ఈ కొత్త యాప్ అందుబాటులోకి వస్తే.. ఇక ప్రజలు ఆధార్ ఫిజికల్ కాపీలను పంచుకోవాల్సిన అవసరం ఉండదు. మాస్క్ వెర్షన్ కూడా కీలకం కానుంది. వినియోగదారుల సమ్మతిని బట్టి ఆధార్ వివరాలను పూర్తి లేదా మాస్క్ ఫార్మాట్‌లో పంచుకునే వీలు ఉంటుంది.

# రాజస్థాన్‌లో కుప్పకూలిన యుద్ధ విమానం

"సాధారణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐఏఎఫ్ జాగ్వార్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఇద్దరు పైలట్లు తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయారు. ఈ కఠిన సమయంలో వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ ఘటనలో పౌర ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు" అని ఐఏఎఫ్ వెల్లడించింది.ఆ యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. కూలిపోవడానికి ముందు అది నియంత్రణ కోల్పోయినట్లు కనిపించిందని స్థానికులు వెల్లడించారు. ఆకాశంలో పెద్ద శబ్దం వినిపించిందని, మండిపోతూ పొలాల్లో పడిపోయిందని చెప్పారు. శకలాల నుంచి ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. ఆ యుద్ధ విమానంలో చెలరేగిన మంటలు పంటపొలాలకు వ్యాపించాయని, వాటిని తాము ఆర్పామని స్థానికులు చెప్పారు. ఏప్రిల్‌లో కూడా గుజరాత్ సమీపంలో జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయింది. ఆ ఘటనలో ఒక పైలట్ సిద్ధార్థ్ యాదవ్ మృతి చెందారు. ఆ ప్రమాదంలో మరొక పైలట్‌ను రక్షించి, యాదవ్ ప్రాణాలు కోల్పోయారు.

# ఆ 8 మంది కాలి బూడిదై ఉంటారు

రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.

# కల్తీకల్లు కాటుకు ఐదుగురు నిరుపేదల మృతి


మృతి చెందారు. చనిపోయిన వారి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అస్వస్థతకు గురైన బాధితులు పలువురు చికిత్స పొందుతున్నారు. ఇందులో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో 22 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. బాధితులు నిమ్స్, గాంధీలో చికిత్స పొందుతున్నారు. సీతారాం (47) ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. ఉపాధి కోసం కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. సీతారాం మేస్త్రీగా పని చేసుకుంటున్నాడు. బాధితులను నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. పోలీసులు కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులో నగేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, కుమార్, రమేశ్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు కారణమైన ఐదు కల్లు కాంపౌండ్‌లను అధికారులు సీజ్ చేశారు. కల్లు కాంపౌండ్‌ల నిర్వాహకుల నుంచి 600 లీటర్ల కల్తీకల్లును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కల్తీకల్లు ఘటనపై బాలానగర్ ఎక్సైజ్ పీఎస్‌లో ఐదు కేసులు నమోదు చేశారు. కల్తీకల్లు నమూనాలను పోలీసులు ల్యాబ్‌కు తరలించారు. కల్తీకల్లు తాగి చనిపోయిన మహిళ మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిన్న ఆసుపత్రిలో స్వరూప మృతి చెందిన విషయం తెలిసిందే. స్వరూప దహన సంస్కారాలకు కుటుంబీకులు సిద్ధమయ్యారు. అంత్యక్రియల కోసం తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆపిన పోలీసులు స్వరూప మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కల్తీకల్లు తాగి చనిపోయినట్ల తేలడంతో పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు.మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళుతుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు- తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగ్రా పని చేస్తున్నాడు. కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు- సమాచారం ఉందని చెప్పారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు ఎంతమంది తాగారు అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.

# గుజరాత్‌లో నదిలో కూలిన వంతెన

అవకాశం ఉందన్నారు. 1985లో నిర్మించిన ఈ వంతెన పాతబడడంతో పాటు.. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కూలిపోయి ఉండొచ్చని అధికారులు అభిప్రాయం వ్యక్తంచేశారు. గుజరాత్‌లోని వడోదర-ఆనంద్ పట్టణాలను కలుపుతున్న ఈ వంతెన కూలడంతో ఇరు పట్టణాల మధ్య రాకపోకలు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.వంతెన కూలిన ఘటనపై ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ స్పందించారు. సంఘటనా స్థలానికి వెళ్లి వంతెన కూలడానికి గల కారణాలను గుర్తించాలని సాంకేతిక నిపుణులను ఆదేశించారు. నదిలో పడిన వాహనాలను తొలగించడానికి వడోదర అగ్నిమాపక శాఖ బృందాలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు చర్యలు తీసుకుంటున్నాయి. బ్రిడ్జి కూలిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం ప్రకటించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

భారీ వర్షాలు..కొట్టుకుపోయిన రోడ్డు

మరో ఘటనలో రాజస్థాన్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఝుంఝును జిల్లాలో కొత్తగా నిర్మించిన రోడ్డు కొట్టుకుపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. భారీ వర్షాలకు కట్లి నదిలో నీటిమట్టం పెరగడంతో వరద ఉద్ధృతి కారణంగా కొత్తగా వేసిన రహదారి కొట్టుకుపోయిందని అధికారులు పేర్కొన్నారు. కాగా రోడ్డు నాణ్యత పైనా స్థానికులు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు.



## డబుల్ ఇంజిన్ సర్కాలున్న రాష్ట్రాల్లో వంతెనలు కూలుతునే ఉన్నాయి

మరణించిన తర్వాత ఇది మరో షాక్. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న గుజరాత్, బిహార్‌లో తరచూ వంతెనలు కూలుతున్నాయి. ఎన్డీఎస్ఏ లేదా వేరే సంస్థలు విచారణ చేస్తాయని భావిస్తున్నా. ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.గుజరాత్‌లోని పద్రా వద్ద మహిసాగర్ నదిపై 'గంభీర' వంతెన కూలిన ప్రమాదంలో నాలుగు వాహనాలు నదిలో పడిపోయాయి. నదిలో పడినవారిలో కొందరిని సహాయక బృందాలు కాపాడాయి. గల్లంతైన మరికొందరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# కాపర్ దిగుమతిపై 50 శాతం సుంకం

చేసుకుంటుంది. వీటిలో ఎక్కువ భాగం చిలీ నుంచే సమకూరుతుంది. దాంతో రాబోయే రోజుల్లో ఈ దేశంలో తయారయ్యే కాపర్‌పై ప్రభావం పడనుందని నిపుణులు చెబుతున్నారు. కేబినెట్ సమావేశంలో ట్రంప్ అదనంగా మరిన్ని సుంకాల గురించి కూడా సంకేతాలు ఇచ్చారు. ఫార్మాస్యూటికల్ దిగుమతులపై 200% సుంకం రావచ్చని, అయితే కంపెనీలు తమ ఉత్పత్తిని తిరిగి అమెరికాకు తరలించడానికి 18 నెలల వరకు సమయం ఉండవచ్చని ఆయన సూచించారు.

# విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, జులై 09(జనంసాక్షి) :** ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, ఆంగ్ల నైపుణ్యాల సాధన కోసం ములుగు జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. దిశా స్వచ్ఛంద సంస్థ వారి సేవలను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆశించిన ఫలితాలు సాధించినందున ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మరో 50 పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సహకరించి దిశా ఫౌండేషన్ సహకారంతో భోధించి పిల్లలకు ఆంగ్ల బాష పై పట్టు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్షం రాజు, సెక్టోరల్ అధికారులు రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐశ్వర్య, మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

**హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు అరెస్ట్**



**హైదరాబాద్, జూలై9 (జనంసాక్షి) :** ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

# ప్రతి విద్యార్థికి పాఠశాల స్థాయిలోనే ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ రూరల్, జూలై 9 (జనం సాక్షి) :** ప్రతి విద్యార్థికి పాఠశాల స్థాయిలోనే ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం సాయంత్రం పట్టణంలోని దివ్య గార్డెన్స్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని,మండలాల వారీగా ఎంఈఓలు ప్రతి పాఠశాలలో ఈ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.2012లో అమలులోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం18 ఏళ్ల లోపు బాలలపై లైంగిక నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలు విధించే అవకాశం ఉందని చెప్పారు.అలాగే ఈ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా చట్టం రూపొందించబడిందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నిపుణుడు డేవిడ్ రాజు ఉపాధ్యాయులకు పోక్సో చట్టం,పాఠశాలల నిర్వహణ,వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అధికారులు పోక్సో చట్టంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.పాల్గొన్న విద్యార్థులు,వక్తలకు, ఎన్‌సీసీ సభ్యులకు కలెక్టర్ జ్ఞాపికలు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీవాణి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ఎంఈఓలు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెలు మృత్యువాత



**మహబూబాబాబాద్, జూలై 9 (జనంసాక్షి) :** నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ మూగ జీవాల పాలిట శాపమైంది. మంగళవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు వైరు తెగిపడగా గొర్రెల పాకలోని మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. పెద్దకొర్పోలులో 11 కేవీ విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెల షెడ్డుపై పడి పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన అర్ధరాత్రి దాటాక చోటు- చేసుకుంది. నూకల లక్ష్మికి చెందిన 18 పెద్ద గొర్రెలు, పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మి రోదిస్తూ గ్రామంలోని పలు ఇళ్ల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైరు ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ వైరు తెగిపడిందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గొర్రెల పాకలోని 18 గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. 20 గొర్రెలు అస్వస్థతకు గురైనట్లు- తెలిపింది. గొర్రెల పాక పూర్తిగా దగ్ధం అయిందన్నారు. ఈ ఘటనలో మొత్తం రూ. 4 లక్షల ఆస్తి నష్టం జరిగింది. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. దీంతో పాటు- ఇళ్ల మీదుగా ఉన్న 11 కేవీ లైన్‌ను తొలగించి గ్రామ మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని కోరారు. ఇప్పటికే పలువురి పశువులు, మూగ జీవాలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కడపునొప్పితో యువకుడి ఆత్మహత్య

**ఆదిలాబాద్, జూలై9 (జనంసాక్షి) :** దండేపల్లి మండలం వందూరుగూడ గ్రామానికి చెందిన యువకుడు కోవ మహేందర్ (19) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోవ మహేందర్ కూలి పని చేసుకుంటూ మద్యానికి అలవాటు పడ్డాడు. గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య చికిత్సలు చేయించుకొని మందులు వాడుతున్నాడు. ఈ నెల 5న కడుపు నొప్పి అధికం కావడంతో మందులు తీసుకువస్తానని దండేపల్లికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో దండేపల్లికి సమీపంలోగల వాగు వద్ద గడ్డి మందు తాగి స్నేహితునికి ఫోన్ చేశాడు. విషయంను కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు కోవ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ముఖాముఖితో ప్రజలకు మేలు: వివేక్



**హైదరాబాద్, జూలై 9 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ మంత్రులతో ప్రజలు నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం ఉండటం చాలా బాగుందని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోందని అన్నారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులతో ముఖాముఖి చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని, జిల్లాల్లో కూడా కలెక్టర్లు ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గ్యారంటీల అమలును పరిశీలించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.



## లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని నిరసన

గణపురం, జూలై 09 ( జనం సాక్షి): పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బుధవారం గణపురం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ప్రీతీ, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమాలతో దిగిరాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గణపురం మండల శాఖ కార్యదర్శి . రవి, మల్లయ్య, మునీర్ పాషా, కర్క, రాజమౌళి, శ్రీదేవి, విజయ, అనూష,, రమా, ఆశ వర్కర్లు రమా, సాఫియా, విజయ, శోభ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ శిక్షణలో కేయూ ఉద్యోగులు



**వరంగల్ (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో 7, 8, 9 తేదీలలో నిర్వహించిన మూడు రోజుల 'ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్' శిక్షణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆడిట్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ ఎన్.కిరణ్ కుమార్, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎం.రాజేష్, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన పి.బాలాజీ, ఖమ్మం విశ్వవిద్యాలయ పీజీ కాలేజీకి చెందిన జే.వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో నోటింగ్, డ్రాఫ్టింగ్, ఎంఎస్ వర్డ్ బేసిక్స్, ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన పొందారు. మూడురోజుల శిక్షణాకాలంలో రోజువారి కార్యాలయ వ్యవహారాల్లో ప్రావీణ్యం, పనితీరులో మెరుగుదల వంటి అంశాలు నేర్చుకున్నారు. ఈ శిక్షణలో పాల్గొన్నవారిని, విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట


**బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి**

**హైదరాబాద్, జూలై 9 (జనంసాక్షి) :** తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ. నరసింహా రెడ్డి వెల్లడించారు. న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బార్ కౌన్సిల్ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు- ఆయన తెలిపారు. ఒకవేళ న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు వచ్చే ఆరోగ్య భీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు- తెలిపారు. ప్రభుత్వం గతంలో న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ. 100 కోట్లు- వెంటనే చెల్లించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉండగా.. 35 సంవత్సరాల పైబడిన ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చోటు- కల్పిస్తామని ఈ సందర్భంగా నరసింహా రెడ్డి తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి బార్ కౌన్సిల్ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ జాతీయ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి , జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఉప్పల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, రంగారెడ్డి ప్రమీల, దీపక్, రమ్య కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికి ఉప్పల శ్రీనివాస్ గుప్త కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యకులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యకులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఓబీసీ జాతీయ సెమినార్లు జరపాలని సూచించారు. ఇదే డిమాండ్‌తో జూలై 23-24 న చలో ఢిల్లీ జాతీయ సదస్సు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జాతీయ బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఏపీ అధ్యక్షుడు బోను దుర్గ నరేశ్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ జాతీయ సదస్సు వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.


అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్‌ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారని, ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెట్ కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సెమినార్ లో వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# చిన్నారెడ్డికి ఉప్పల సన్మానం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** తన నివాసానికి (నాగోల్) కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసారు. చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించారు.

# సరైన ప్రణాళిక ఉంటే జనాభా కూడా వరమే!



జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. భారతదేశంలోని రాష్ట్రాల పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయి. ఉత్తర భారతానికి చెందిన యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యతనిస్తుండగా.. దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు సమస్యలకు కారణమని తెలుస్తున్నది. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువ అని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. 143 కోట్ల జనాభాతో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, 142 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జూలైలో నిర్వహించనున్న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని..

### సరైన ప్రణాళికలతో సింగపూర్ ఇలా..

జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. ఇందులో అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. జనసాంద్రత పరంగా సింగపూర్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు మాత్రమే కాగా, చదరపు కిలోమీటర్ కు 8,595 మంది నివసిస్తున్నారు. అయితే అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తున్నది. 1960–70లలో 'స్టాప్ ఎట్ టూ' కార్యక్రమం ద్వారా జనన రేటును తగ్గించిన ఈ దేశం.. 1980ల నుండి ప్రో–నాటలిస్ట్ విధానాలతో (బేబీ బోనస్ స్కీమ్) ద్వారా జనన రేటును సమతుల్యం చేసింది. జనాభా విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే ఈ దేశ అభివృద్ధికి కారణమని తెలుస్తున్నది.

### డిసిషన్స్‌పైనే చైనా డెవలప్ మెంట్..

జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్ లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. అయితే కఠిన విధానాలు జనాభా నియంత్రణలో విజయవంతమైనప్పటికీ, దీర్ఘకాల సామాజిక పరిణామాలను పరిగణనలోకి తీసుకోకపోవడం సమస్యలను సృష్టించింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది.

### భారతదేశం.. మేల్కొనాల్సిన సమయం..

భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించగా, ఇప్పుడు ఇక్కడ సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారత దేశంలో యువ జనాభా 65% (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్–ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ–నగర అసమానతలను తగ్గించవచ్చు. సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి సమృద్ధికి మార్గాలను వెతికితే.. కొన్ని దశాబ్దాల్లోనే ఇండియా నంబర్ వన్ ఆర్థిక శక్తిగా మారే అవకాశముంది.



ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

## బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేకుండా
# పరిశోధన, అభివృద్ధి సాధ్యమా!?

కేంద్ర కేబినెట్ ఇటీవల రూ.1 లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్‌డీఐ) పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం ప్రైవేట్ రంగాన్ని ప్రాథమిక పరిశోధనలో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకంలో ప్రధానంగా "అనుసంధాన జాతీయ పరిశోధన ఫౌండేషన్" (ఏఎన్ఆర్ ఎఫ్)లో ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తారు. ఈ నిధులు తక్కువ వడ్డీ రుణాల రూపంలో ఉంటాయి. ఏఎన్ఆర్ ఫ్ అనేది సైన్స్ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పనిచేసే స్వతంత్ర సంస్థగా రూపొందించబడింది. ఇది ప్రాథమిక పరిశోధనలకు నిధులు కేటాయించడానికి మరియు ప్రైవేట్ రంగాన్ని పరిశోధనలో పాల్గొనేలా చేయడానికి ఉద్దేశించబడింది. ఏఎన్ఆర్ఎఫ్ ద్వారా నిధుల కేటాయింపు ఒకే విండో వ్యవస్థగా పనిచేస్తుంది. ఈ సంస్థలో 70 శాతం నిధులు ప్రైవేట్ రంగం నుండి వస్తాయని భావిస్తున్నారు.

ఈ ఆర్డీవో మరియు ఏఎన్ఆర్ఎఫ్ ద్వారా, ప్రభుత్వం తమ వంతు కృషి చేసిందని, ఇప్పుడు ప్రైవేట్ రంగం ముందుకు వచ్చి భారతదేశ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఖర్చులో ప్రభుత్వం ప్రస్తుతం 70 శాతం వాటాను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ గొప్ప లక్ష్యాలలో గతంలో ఇలాంటి పథకాలు విఫలమవడానికి కారణమైన సమస్యలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.

మొదటి సమస్య ఏమిటంటే, నిధులు పొందడానికి ఒక షరతు ఉంది. అది ఏమిటంటే, ఒక నిర్దిష్ట స్థాయి అభివృద్ధి మరియు మార్కెట్ సామర్థ్యం ఉన్న ఉత్పత్తులు, అంటే టెక్నాలజీ రెడీనెస్ లెవెల్–4 (టీఆర్ఎల్–4) ప్రాజెక్టులు మాత్రమే అర్హత పొందుతాయి. టీఆర్ఎల్–4 అనేది 1970లలో అమెరికా యొక్క నాసా సృష్టించిన తొమ్మిది స్థాయిల వ్యవస్థ. టీఆర్ఎల్–1 అంటే ప్రాథమిక పరిశోధన, టీఆర్ఎల్–9 అంటే అధునాతన సిద్ధత. టీఆర్ఎల్–4 అనేది సగం వరకు అభివృద్ధి చెందిన పరిశోధనను మాత్రమే సమర్థించే ఒక ఆకస్మిక నిర్ణయం. ఒకవేళ ఇలాంటి ఖచ్చితమైన ఫార్ములా ఉంటే, 'తదుపరి పెద్ద ఆవిష్కరణ'ను అంచనా వేయడం కష్టమైన వెంచర్ క్యాపిటల్ పరిశ్రమ ఉండేది కాదు.

ఈ పథకం, సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు తమ సైనిక–పారిశ్రామిక సముదాయాల వల్ల ఈ స్థాయికి చేరుకున్నాయనే విషయాన్ని మరచినట్లుంది. యుద్ధ భయం వల్ల ఖరీదైన మరియు ప్రమాదకరమైన సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉదాహరణకు, ఇంటర్నెట్ లేదా గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) లాంటివి తర్వాత సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయి.

భారతదేశం నుండి శాస్త్రవేత్తలు అవకాశాల కొరత వల్ల పాశ్చాత్య దేశాలకు వలస వెళ్తున్నారు. అలాగే, శాస్త్రవేత్తలు రూపొందించిన ఉత్పత్తులను తయారు చేయగల లోతైన నైపుణ్యం ఉన్న తయారీ రంగం భారతదేశంలో



లేదు. బడ్జెట్ కేటాయింపులు ఒక్క రాత్రిలో ఈ సమస్యలను పరిష్కరించలేవు. దీనికి పెద్ద స్థాయి సంస్కరణలు అవసరం.మన దేశ బడ్జెట్లో పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయగలిగితేనే భారత రక్షణ రంగంలో యుద్ధం రంగానికి సంబంధించిన అధునాతన ఆయుధాలు, టెక్నాలజీనీ, విడిభాగాలను కూడా సమకూర్చుకొనే అవకాశం ఉంటుంది.ఇంత వరకు మన దేశం ఈ విషయంలో సరైన శ్రద్ధాసక్తులు కనపర్చలేదు. మన దేశ రక్షణ అవసరాల కొరకు 70 శాతం రష్యాపై ఆధారపడ్డాము. ఇప్పుడు ఆమెరీ, కెనడా, ఇజ్రాయిల్ పై ఆధారపడి ఉన్నాము. అయితే ఇటీవల అమెరికా ఆయుధాలు, యుద్ధ విమానాలు దిగుమతులు కేవలం తమ దేశం నుండి మాత్రమే కొనుగోలు చేయాలనే ఆంక్షలు పెడుతుంది. అయితే అమెరికా మన శత్రు దేశం పాకిస్తాన్ కు కూడా ఈ ఆయుధాలు, యుద్ధ విమానాలు, డ్రోన్లు సప్లై చేస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ మన ఆర్ అండ్ డీ విభాగాల ద్వారా స్వయంగా ఆయుధాలు సమకూర్చుకోవాలని ఆశిస్తుంది. ఐతే రక్షణ రంగంలో ప్రభుత్వ రంగాన్ని విస్మరించి, ప్రయివేటు రంగాన్ని ప్రోత్సాహించరాదని కొందరు సైనిక రంగ నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అయితే ప్రస్తుతం భారత ప్రభుత్వం రక్షణ రంగంలో భారీఎత్తున నిధులు మంజూరు చేసే అవకాశాలు లేవు. అందుకే ఉమ్మడిగా నిధులు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ రంగాలకు కేటాయించాలని ప్రణాళికలు వేస్తుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

### నీ హృదయానికి

పుట్టుకతో
వచ్చే లక్షణాలు
క్రమంగా అలవాట్లుగా
గుణాలుగా మారుతాయి
ఆ గుణాలు
నలుగురు ఆచరించేలా ఉండాలి
స్ఫూర్తి పెంచేలా ఉండాలి
చెడు గుణాల్ని త్యజించి
మంచి కర్మలని చేసిన రోజే
ఓ మనిషి పరిణతి చెందుతాడు
ఓ మనిషి పరిగణలోకి వస్తాడు
ఏది సరైనదో
నీ హృదయానికి
తప్పక తెలుస్తుంది..
తప్పని తెలిసినా
తప్పదని నువ్వు చెయ్యొద్దు
ఆ ఈశ్వరుడిని
వదులుకోవద్దు

కోటం త్రిశూల్
8523005678



### "వాదం ఓ చైతన్యనినాదం"

వాదం ఓ ఉద్యమనాదం!...
ఒకవాస్తవాన్ని వ్యక్తీకరించడానికి
ఒక సిద్ధాంతం రాద్ధాంతంగా
వాదనరూపాన్ని ఆశ్రయిస్తుంది!...
వాదం నిలవాలంటే వాస్తవముండాలి
ఆనంతాన్వేషణలో అడుగులువేయాలి!
లోకసంచారై లోకం పోకడ తెలుసుకోవాలి!!...
కూలిన నిజాలను నిలబెట్టుకుంటూ...
వంచించే నమ్మకాలపై వలపును కురిపిస్తూ...
బంధించిన మానవీయతను
విముక్తి గావించాలి!...
కాలవాహినిలో వాదం కలిసిపోకుండా
సరికొత్త దారులు వేయాలి!...
ఓ విప్లవాత్మక మార్పుకొరకు
సన్నిహితసంబంధాలు పెంచుకోవడానికి
వాదం ఓ మార్గాన్వేషి కావాలి!..
సంఘీభావంతో సాగిపోతూ
ఆత్మీయంగా అల్లుకుపోవాలి!....
వాదం నిలవాలంటే వాక్యంలో
స్వార్థం ఉండకూడదు!...
కొందరు వాదాన్ని తలకెత్తుకొని
చలించి చైతన్యంగా నిలుస్తారు!..
ఉద్యమాల ఊపిరితో
ఊపిరి పోసుకున్న వాదం...
ప్రగతి భవితను సరిద్దిదే వాదం...
ఆ కటిక చీకటిని అణిచివేసేది కావాలి
వాదాన్ని నిలిపేవారు
ఉద్దండులై ఉండాలి!...
ఓ క్రాంతిరథమై కదలాలి!...
బతుకు గతుకులను సరిచేయాలి!...
యువశక్తికి ఊతమై...
నవశక్తికి నాందియై...
భుజం కలిపి నిజం కొరకు నిలవాలి!...
అణగారిన జీవితాలకు
ఆసరాగా ఆదుకోవాలి!...
వాదం ఒక ఆయుధం...
వాదం ఒక పరివర్తనకు ఒకమార్గం...
వాదం వేదన కాకూడదు!!...
మానవ మనగడకు చేయూతనివ్వాలి..
అందరి గుండెతలుపులు తట్టి మేలుకొల్పాలి!...
మానవీయ సిద్ధాంతాన్ని
నిత్యం వెలుగిస్తూ ఉండాలి!...
అందరికీ అమృతహస్తమై ఆదుకోవాలి..
వాదం ఓ అద్భుత భావజాలం...
శాంతి సాధనకోసం మానవ ప్రగతికోసం
పాటుపడాలి!...
శ్రమైక జీవన సాధన కోసం
కదిలే కాలమై సాగిపోవాలి!!...

అంబటి నారాయణ
నిర్మల్, 9849326801

# అధిక జన ప్రభంజనం

**(జులై 11, ప్రపంచ జనాభా దినోత్సవం)**

ఆందోళన కలిగించే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించ డానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వనరులను సమీకరిం చడానికి, మరియు బలోపేతం చేయడానికి ప్రపంచ దినోత్సవాలు జరుపుకుంటాం. ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యల పై ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని 1989లో ప్రారంభించింది. కుటుంబ నియంత్రణ యొక్క ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం మరియు మానవ హక్కులు వంటి వివిధ జనా భా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. 1987 జులై 11 నాటికి ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకో వడంతో ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఇక అప్పటి నుంచి క్రమం తప్పకుండా జులై 11న ప్రతి ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 2025 థీమ్ "మాతాశిశు శ్రేయస్సు కోసం ఆరోగ్యకరమైన సమయం మరియు ఎడం(అంతరం) కలిగిన గర్భధారణ . ప్రపంచ జనాభా పోకడలు: 1987 జులై 11 నుంచి సరిగ్గా 20 ఏళ్ల తరువాత అంటే జులై 11, 2007 నాటికి ప్రపంచ జనాభా 6,602,226,175కు చేరుకున్నట్లు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. 2008 జూన్ 28 నాటికి 6.7 బిలియన్లు ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లకు చేరుకుంది. ఇది 2021లో దాదాపు 7.9 బిలియ న్లకు చేరుకుంది. 2050లో ప్రపంచ జనాభా 9.7 బిలియన్లకు చేరే అవకాశముందని కూడా పేర్కొంది. 1,428.6 మిలియన్ల జనభాతో మొదటి స్థానంలో భారత్, 1,425.7 మిలియన్ల జనాభాతో చైనా రెండో స్థానంలో ఉండగా, 340 మిలియన్ల జనాభాతో అమెరికా మూడో స్థానంలో ఉంది. అయితే 2023 నాటికి మొదటి స్థానంలో ఉన్న చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించింది. ప్రస్తుతం ఈ రెండు దేశాలు ప్రపంచ జనాభాలో 37 శాతం ఆక్రమించాయి. దంపతులు తాము కోరుకున్న ప్పుడే, కోరుకున్నంత మంది పిల్లలను కనగలిగే వసతులు ఇప్పుడు ఉన్నాయి. తమ బిడ్డలకు చక్కని విద్యను అందించడం, ఆరోగ్యవంత మైన పరిసరాల్లో పెరిగే అవకాశం కల్పించడం తప్పనిసరి అని భావిస్తున్న తల్లిదండ్రులు, దానికి తగ్గట్లుగా తమ ఆర్థిక స్థితి ఉండేలా చూసుకుంటున్నారు. ఎక్కువ మంది పిల్లలు పుట్టినట్లయితే, వారి అవసరాలను తీర్చటం తమకు కష్టమని వారు గుర్తిస్తున్నారు. అందుకే తక్కువ సంతానం తోనే చిన్న కుటుంబంగా పరిమితం చేసుకుంటున్నారు. అప్పుడే పిల్లలు వద్దనుకున్నా, బిడ్డల మధ్య ఎడం కావాలనుకున్నా, వాడటానికి స్త్రీ, పురుషులకు గర్భనిరోధక సాధనాలు అందుబాటులో ఉన్నాయి.

**కాన్పు కాన్పుకు మధ్య ఎడం ఎందుకు?:**

కొందరికి చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు జరుగుతాయి. ఇలాంటప్పుడు తల్లీబిడ్డల ఆరోగ్యం దృష్ట్యా మొదటి సంతానాన్ని వాయిదా వేయడం మంచిది. అలాగే ఒక బిడ్డ కలిగిన దంపతులు కూడా కాన్పుల మధ్య 3 సంవత్సరాల ఎడం వుండేటట్లు చూసుకోవాలి. దీనికి శాస్త్రీయమైన కారణాలు అనేకం ఉన్నాయి. కాన్పు సమయంలో స్త్రీలు ఎంతో రక్తాన్ని కోల్పోతారు. వారు తిరిగి సాధారణ ఆరోగ్యస్థితికి చేరుకోవడానికి కనీసం మూడు ఏళ్లు పడుతుంది. ఒక బిడ్డ వెంటనే మరో బిడ్డకు జన్మనిస్తే స్త్రీకి పోషకాహార లోపమే కాక పుట్టే బిడ్డ బరువు తక్కువగా పుట్టచ్చు, ఆ స్థితిలో మొదటి బిడ్డను సరిగా చూసుకోవడం కష్టం. కాన్పుల మధ్య వ్యవధి లేకపోవడం తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని దెబ్బతీయ డమే కాక శిశు మరణాలకు కూడా కారణం అవుతుంది.

**నిరోధ్:** సంభోగ సమయంలో గర్భనిరోధానికై పురుషుడు ఉపయోగించే సాధనం నిరోధ్. ఇది పలచటి రబ్బరుతో తయారు చేయబడింది. దీన్ని పురుషుడు తన జననాం గానికి తొడుగులా అమర్చుకోవలసి ఉంటుంది. నిరోధ్ వాడటం వల్ల లాభాలు అనేకం. దీన్ని ఉపయోగించడం సులభం. అన్ని విధాలా ఇది సురక్షితమైనది. దీన్ని వాడేందుకు డాక్టరు పరీక్ష సంహాలు అవసరం లేదు. స్త్రీ పురుషులలో సుఖవ్యాధులు ఒకరి నుండి ఒకరికి సంక్రమించకుండా కూడా ఇది అరికడుతుంది. కానీ మన దేశంలో 3% మాత్రమే వాడుతున్నారు. నిరోధ్ ని వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతీ సంభోగానికి కొత్త నిరోధ్ మాత్రమే వాడాలి. ఉపయోగించిన నిరోధ్ ని ముడివేసి, పేపర్లో చుట్టి, చెత్తబుట్టలో వేయాలి. నిరోధ్ ప్యాకెట్లు పిల్లలకు అందుబాటులో లేకుండా చూసుకోవాలి.


**గర్భ నిరోధక మాత్రలు:**

గర్భ నిరోధానికై స్త్రీలు వాడగల రెండు రకాల సాధనాలలో ఒకటి గర్భ నిరోధక నోటి మాత్రలు, రెండవది కాపర్ టి. గర్భనిరోధక నోటి మాత్రలను ఋతుస్రావం ప్రారంభమైన 5వ రోజు నుండి రోజు ప్రతి రాత్రి వరుసగా వేసుకోవాలి. ఏ మాత్ర నుండి మొదలు పెట్టాలో ప్యాకెట్ వెనుక గుర్తించబడి ఉంటుంది. ఒక ప్యాకెట్ లో 28 టాబ్లెట్స్ ఉంటాయి. 21 మాత్రలు తెలుపు రంగులోను, 7 మాత్రలు నలుపు లేదా ఎరుపు రంగులో ఉంటాయి. తెల్లరంగులో ఉన్నవి హార్మోన్ మాత్రలు. వేరే రంగులో ఉన్నవి ఐరన్ మాత్రలు. ఒక ప్యాకెట్ అయిపోయిన వెంటనే తిరిగి రెండవ ప్యాకెట్ ప్రారంభించాలి. ఏ రోజైనా మాత్ర వేసుకోవడం మరిచిపోతే మరుసటి రోజున ఉదయం ఒకటి, సాయంత్రం ఒకటి వేసుకోవాలి. మొదటిసారిగా ఈ మాత్రలు వాడేముందు డాక్టరును సంప్రదించాలి. ఈ మాత్రలు గ్రామాలలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాలలో ఏ.ఎన్.ఎం.లవద్ద లేదా ఆషా కార్యకర్తల వద్ద ఉచితంగా పొందవచ్చు. గర్భిణిగా ఉన్నప్పుడు, పాలిచ్చే తల్లులు ఆరునెలల వరకు, గుండె జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు, ఉబ్బస వ్యాధి, కాలేయపు వ్యాధులున్నవారు, గర్భ సంచికి, సర్విక్స్ కి క్యాన్సర్ ఉన్నవారు, గత ఆరు నెలలలోపు పచ్చకామెర్లు వచ్చినవారు ఈ మాత్రలు వాడరాదు.

**కాపర్– టి:** ఇంగ్లీష్ అక్షరం టి ఆకారంలో ఉండే సాధనం ఇది. పాలిథిన్ తో తయారై న ఈ సాధనాన్ని కుటుంబ నియంత్రణ కోరుకునే స్త్రీ గర్భసంచీలో అమరుస్తారు. ఈ పరికరంలోని నిలువు భాగం చుట్టూ పరిశుభ్రంగా ఉండే సన్నని రాగితీగ అమర్చబడి ఉంటుంది. ఇద్దరు బిడ్డల మధ్య 3 ఏళ్ళ కనీస వ్యవధి ఉండేలా చూసుకోవడానికి కాపర్– టి చాలా అనువైన సాధనం. ప్రసవానికి ఆరు వారాల తరువాత గానీ, బహిష్టు అయిన వారం రోజుల లోపు గానీ ఈ సాధనాన్ని స్త్రీ గర్భసంచీలో అమర్చవచ్చు. ఒకసారి అమరిస్తే 3 నుంచి 10 సం.ల వరకు దీన్ని గర్భసంచీ లోనే ఉంచొచ్చు. 3 యేళ్ళ తర్వాత పిల్లలు ఒకవేళ కావాలనుకుంటే దీన్ని తీయించేసుకుంటే చాలు. 'కాపర్ టి' ఎంతో' నమ్మకమైన, సురక్షితమైన పద్ధతి అయినప్పటికి గ్రామాలలో వీటిపై అపోహలు, అనుమానాలతో స్త్రీలు ముందుకు రాక, వెంట వెంటనే గర్భం ధరించడం జరుగుతుంది. అభివృద్ధి చెందిన దేశాలలో మహిళలు గర్భ నిరోధక సాధానాలను సమర్థవంతంగా ఉపయోగిస్తూ, ఒక ప్రణాళిక ప్రకారం తాము కావాలనుకున్నప్పుడే సంతానాన్ని పొందగలుగుతున్నారు. మనదేశంలో ఈ సాధనాల గురించి తెలుసుకొని వాడుతున్న వారి సంఖ్య 3% మాత్రమే. పిల్లల్ని కనే వయస్సులో ఉన్న దంపతులందరూ ఈ సాధనాల గురించి పూర్తి సమాచారం తెలుసుకుని, తగిన పద్ధతిని ఎంచుకుని 100 శాతం ఆచరణలో పెట్టాలి.

**అంతర ఇంజక్షన్:** కొత్తగా పెళ్ళైన మహిళలకు, పిల్లల మధ్య ఎడం కావాలనుకునే మహిళల గర్భనిరోధానికి యిచ్చే ఇంజక్షన్ అంతర. మూడు నెలలకోసారి ఇస్తారు. ఈ ఇంజక్షన్ ఆపివేసిన మూడు నెలలకు తిరిగి గర్భం దాల్చవచ్చు.

**శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు:** కుటుంబంలో భార్యా భర్తలు తమకు ఎంతమంది సంతానం కావాలో నిర్ణయించుకుని ఇద్దరిలో ఎవరైనా ఒకరు శాశ్వత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవచ్చు. మగవారికి 'వేసెక్టమి లేదా కోత కుట్టు లేని వేసెక్టమి. ఆడవారికి 'ట్యూబెక్టమి లేదా డబుల్ పంచ్ లాపరో స్కోపిక్ ట్యూబెక్టమి 'అని రెండు రకాల శస్త్ర చికిత్సలు ఉన్నాయి. నిజానికి ఆడవారి కంటే



మగవారికి చేసే ఆపరేషన్ చాలా తేలిక.

**ట్యూబెక్టమి(సాంప్రదాయకరమైన పద్ధతి) :**

శాశ్వత పద్ధతిలో కుటుంబ నియంత్రణను కోరుకునే స్త్రీ, ట్యూబెక్టమి పద్ధతిని ఎంచుకోవచ్చు. ఈ ఆపరేషన్ శాశ్వతమైనది, సురక్షితమైనది, నమ్మకమైనది. ఆపరేషన్ బహు సులభం. ఈ పద్ధతిలో పొత్తి కడుపు మీద చిన్న కోత ఇచ్చి, అండనాళముల లోని కొంత భాగాన్ని కత్తిరించి తీసివేసి, వాటి కొనలను వేరు వేరుగా ముడి వేస్తారు. తరువాత చర్మంపై రెండు గాని మూడు గాని కుట్లు వేస్తారు. శస్త్రచికిత్స తరువాత వారం రోజులు ఆస్పత్రిలో ఉండవలసి వస్తుంది. అటు తరువాత కొద్ది రోజులు విశ్రాంతి అవసరం.

**కోత, కుట్టులేని వేసెక్టమీ ( ఎన్.యస్.వి.):** ఈ శస్త్ర చికిత్స చేయడానికి కోతగానీ, కుట్టు కానీ వేయవలసిన అవసరము లేదు. ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యులు ఈ శస్త్ర చికిత్స చేస్తారు.శస్త్ర చికిత్స అయిన అర్ధగంట తరువాత ఇంటికి వెళ్లవచ్చును. సాంప్ర దాయ వేసక్టమిలో లాగే శస్త్ర చికిత్స అయిన తరువాత 3 నెలల వరకు లేక 20 వీర్య స్కలనముల వరకు నిరోధ్ వాడి తీరాలి. సాంప్రదాయమైన వేసెక్టమీ, ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్నాయి. కాని ఇతర పద్ధతి శస్త్ర చికిత్సలు (డీపీఎల్. లేదా ఎన్.యస్.వి. ) నేర్పరులైన, అనుభవజ్ఞులైన వైద్యులు అన్ని సదుపాయాలు గల ఏరియా/జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహిస్తున్నారు.

రీకేనలైజేషన్ : పుట్టిన బిడ్డలు జీవించి ఉంటారో ఉండరోనన్న భయంతో కొందరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి సందేహిస్తుంటారు. నిజానికి ఇలాంటి భయాలు అనవసరం. కుటుంబ నియంత్రణ చేయించుకున్న తరువాత కూడా ఏ కారణం చేతనైనా మళ్ళీ పిల్లలు కావాలనుకొంటే, తిరిగి ఆపరేషన్ (రీకేనలైజేషన్) చేయించుకొని, బిడ్డలను కనగల అవకాశం ఉంది.

-నాశబోయిన నరసింహ(నాన),
కవి,రచయిత, ఆరోగ్యవిస్తరణ అధికారి, 8555010108.

### పయోధరాల పంతం

పంట పొలాల మీద పయోధరాల పంతం
కనిపించకుండపోతే
కరుణించకుండపోతే
బతుకుచిత్రం గీయలేక
ప్రగతిచక్రం తిప్పలేక
రాలినకలలపూత ఆకలిమోత గ్రాసదాత
నిర్వికల్ప నిర్వేద నిస్సహాయ అన్నదాత
పేరుకున్న నిరాశలో తేరుకోని దుఃఖంలో
వానా నీ గానమే క్షణంక్షణం
వానా నీ ధ్యానమే ప్రతిక్షణం
ఆశతో కుతూహలం చంపుకోక నీకై ప్రార్థన
నిరాశతో హాలాహలం దింపుకోక నీకై
అభ్యర్థన
ఏది వానా నీ జాడ
చెమ్మలేని చెట్టుకొమ్మలేని నిత్యాగ్ని
గుండమైన ఊరు వాడ
సర్వజనులకు సర్వకాలాలకు నివేదిక్కు
సాయం లేని న్యాయం లేని వ్యవసాయమే
హక్కు
పైరెండినా గొంతెండినా
ప్రాణప్రదాలన్నీ ప్రళయించినా
కరువు గుప్పిట్లో పచ్చని కాగడా ధగధగలకై
పరువు కౌగిట్లో వెచ్చని బావుటా నిగనిగలకై
సిరులు కురిసే వాన జాణ ఆడనీ
వరాలొసిగే వాన వీణ మోగనీ

కోటం చంద్రశేఖర్
9492043348

### అవార్డులు

మా అమ్మ
ఓ సహజ నటి
మనస్సుతో
ప్రేమ ఆప్యాయతలకు
జీవం పోసే....
నా భార్య
ఓ అసమాన్య నటి
మొఖంలో
నవరసాలు ప్రదర్శించే....
అత్తకోడళ్లకు
అవార్డులుంటే
మా ఇంటికే వచ్చేను!..

సాహితీ పద్మ
తుమ్మా రాజా
కోదాడ
8099918883

# మెదక్ ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 9 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావుకు మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులతో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతు... మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగిన సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు బిఆర్ఎస్ నాయకులను ఏ విధంగా భయభ్రాంతులకు గురి చేసి ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నాడు. దీనికి పాతినిధ్యం వహిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు గతంలో కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అప్పటి ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక ఛానల్ తో మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యే రోహిత్ రావు కెసిఆర్,కేటీఆర్, హరీష్ రావులపై అసభ్య పదజాలాలతో మరోసారి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడాని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే రోహిత్ రావు తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని ఇలా మాట్లాడం సరికాదని మీరు ఒక ఎమ్మెల్యే ప్రజలకు ఇదేనా సందేశం ఇవ్వడం అని ఆమె హెచ్చరించారు. మీరు ఈ విధంగా మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు బరాబర్ కౌంటర్ ఇస్తారని అన్నారు. మీరు బెదిరిస్తే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. ఎన్ని కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన మా నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన ఇకపై సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మీరు మర్యాదగా గౌరవంగా మాట్లాడండి మేము సమాధానం చెప్పుతాం అని అన్నారు. మీరు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం మానుకోండి. బిఆర్ఎస్ కార్యకర్తలను ఇండ్లల్లో నుంచి గుంజుకు వచ్చి బట్టలూడదీసి కొడుతారు అసభ్యకరమమైన పదాలతో కేసిఆర్ అభిమానుల ను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే రోహిత్ తీరు పై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని మెదక్ ఎస్పికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి వీడియో క్లిప్పింగ్ ను కొందరు వారి అనుచరులు వాట్సాప్ గ్రూపులలో ట్రోల్ చేస్తున్నారు అని అన్నారు. దీనికి బిఆర్ఎస్ కార్యకర్తలు, కేసిఆర్ అభిమానులు ఖండిస్తుంటే వారిని చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారు అని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన కేసిఆర్ పట్ల ఈ విధంగా మాట్లాడడమే కాకుండా మెదక్ జిల్లాలోని పలు వాట్సాప్ గ్రూపులలో దానిని ఖండిస్తున్నటు వంటి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, చంపుతామంటూ మెదక్ ఎమ్మెల్యే అనుచరులు అర్ధరాత్రి ఫోన్ లు చేస్తూ నానా హంగామా సృష్టించారు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులను బెదిరింపులకు గురిచేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఏలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగినా అందుకు పూర్తి నైతిక బాధ్యత మెదక్ ఎమ్మెల్యేదే అని అన్నారు. కావున కేసిఆర్‌పై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్యేపై, కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తు చంపుతామంటూ బెదిరిస్తున్న వారి అనుచరులపై చట్టపరమైన విచారణ జరిపి కేసులు నమోదు చేయాల్సిందిగా మెదక్ ఎస్పీ గారిని కోరారు.వీరి వెంట రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే.చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్,మాజీ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్,న్యాయవాది జీవన్రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు విశ్వం, కిషోర్ ఆర్కే. శ్రీనివాస్,జయరాజ్ మాయ. మల్లేశం,మెదక్, హవెలిఘనపూర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు లింగా రెడ్డి, కృష్ణ గౌడ్, బట్టి ఉదయ్,సాయ గౌడ్, అహ్మద్, రంజా,నారాయణ,ఉమా మహేశ్వర్, సాప. సాయిలు, శ్రీను నాయక్, స్వామి నాయక్, రంజిత్, లక్ష్మణ్, కిరణ్, రంజిత్ లడ్డు తదితరులు ఉన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తే ఖబడ్దార్

- సీఐటీయూ హెచ్చరిక



**అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 9 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నాలు చేస్తే తీవ్రంగా ఎదుర్కొంటామని సీఐటీయూ జిల్లా నాయకులు ఇ. నర్సింహ్మా హెచ్చరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలు భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ వద్ద విజయవాడ జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది. నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి. ప్రతి కార్మికుడికి కనీస వేతనంగా రూ.26,000 చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తోందని, పని గంటలను పెంచే నిర్ణయాలు కార్మిక హక్కులపై దాడిగా అభివర్ణించారు."కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వ విధానాలకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికుల హక్కులను తక్కువ అంచనా వేయడాన్ని సహించం" జనాదికారాల కోసం పోరాటం కొనసాగుతుంది అని నర్సింహ్మా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్, నాయకులు ముత్యాలు, జంగయ్య, మహేష్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సమ్మె..

- కార్మికుల కనీస వేతన డిమాండ్



**అల్వాల్, జూలై 9 (జనంసాక్షి) :** ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. అల్వాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ప్రతి కార్మికునికి కనీస వేతనంగా రూ.26,000, పెన్షన్‌గా రూ.9,000 అందించాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, థర్డ్ పార్టీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నాలుగు కార్మిక చట్టాలను (లేబర్ కోడ్స్) వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు రవిచంద్రన్, మహేందర్, అల్వాల్ కార్మిక నాయకుడు కౌసర్, బి.శ్రీనివాస్, తిరుపతి, వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, రాజ్‌కుమార్, తులసితో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి..
- రైతులు దున్నుకుంటున్న భూములను ప్రభుత్వం తీసుకోవడం అన్యాయం



**మొయినాబాద్, జూలై 9 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని లాక్కోవడం ఎంతవరకు సమంజసం అని టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో 100 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనం00 చేసుకునేందుకు గోశాల పేరుతో ముందుకు వస్తుందని ఇది రైతులకు అన్యాయం జరుగుతున్న ప్రభుత్వం కళు మూసుకుంటుందని అన్నారు ఏది ఏమైనా కొన్ని సంవత్సరాల నుంచి రైతులు భూమి దిక్కుగా జీవిస్తూ వస్తున్న పేద రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇక నమ్మరని ఆయన అన్నారు కనీసం ప్రభుత్వం రైతుల భూములు తీసుకుంటున్నామని చెప్పడమే కాకుండా తప్పు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు రాష్ట్రంలో ప్రభుత్వ భూములపై కన్నేసిన రేవంత్ రెడ్డి సర్కార్ అమ్ముకోవడమే తప్ప అమాయకులకు న్యాయం చేయడం ఎక్కడ జరగడం లేదని పేర్కొన్నారు ఎంకేపల్లి లో రైతులు తమ పొలాలు లాక్కుంటున్నప్పటికీని కనీసం ఎకరాకు 500 గజాలు ఇవ్వాలని కోరుచున్న పట్టించుకోకపోవడం అధికారుల నిదర్శనం ప్రభుత్వ ఆలతత్వం దీనికి నిదర్శనమని అన్నారు పంటలు పండిస్తూ తమ పొలాలలో వేసిన జొన్న కంది పెసర సచార పంటలను రైతులు చూపిస్తూ కన్నీరు పెట్టించడం బాధాకరం వేసిందని గుర్తు చేశారు ఇప్పటికైనా సర్కార్ దిగివచ్చి రైతులతో నేరుగా మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుందని లేదంటే రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ రైతులకు ఎల్లవేళలా టిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని ఏది ఏమైనా వారితోనే ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు ఎన్నుకునే వారి పేద రైతుల వారికి కంటతడి పెట్టించడం ఎంతవరకు సమంజసం అని గుర్తు చేశారు ఇకనైనా ఇలాంటి పనులు మానుకొని అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం కృషి చేయాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి నాయకులు సిఆర్ యాదవ్ రాఘవరెడ్డి సుధాకర్ యాదవ్ గేవాల్తో కృష్ణారెడ్డి సంజీవ్ సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి రావు సురేష్ గౌడ్ రాము వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంకేపల్లి పేద రైతులు బాధితులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె ఘనవిజయం

- పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో



**అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 9 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపుతో జరుగుతున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో నిర్వహించిన సమావేశం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ ముగింపు తరువాత కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ "కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కార్మిక హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టదాయకమైన 9 కొత్త కోడ్‌లను తీసుకువచ్చింది. కార్పొరేట్ సంస్థల మేలు కోసమే ఈ చట్టాలను రూపొందించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేసి, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ ఉద్యోగాల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. కార్మికులు ప్రశ్నిస్తే జైలులో పెడతామని బెదిరిస్తున్నారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును లేకుండా చేయాలని, 12 గంటలు పని చేయాలని అడ్డమైన చట్టాలు తీసుకురావడమే ఇందుకు నిదర్శనం," అని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, సిఐటియు నాయకులు గుండె శివకుమార్, ఎలకపల్లి మహేష్, ఆలేటి ఆటం, మైసయ్య, జంగయ్య, నరసింహ, మైపాల్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి బస్, మైసయ్య, రవి, వందలాది మంది కార్మికులతో కలిసి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం అవసరమని నాయకులు పిలుపునిచ్చారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**సదాశివపేట, జూలై 9 (జనం సాక్షి) :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని 19,11,22 వార్డు లలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పురపాలక సంఘం కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరికి కూడా ఇండ్లు వస్తాయని ఎవరు కూడా అధైర్య పడొద్దు అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రుణమాఫీ, రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమా, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, పిల్లోడి విశ్వనాథం,అరుణ్, రాయిపాడ్ రమేష్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తుకారం, తుల్జారాం, రఘు, షెజి బాయ్,చోటు బాయ్,సాబేర్, హౌసింగ్ ఏడి, మున్సిపల్ ఏఈ, అధికారులు,నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమురవెల్లిలో నిరసన ప్రదర్శన



**కొమురవెల్లి, జూలై 9 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని కార్మిక రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొమురవెల్లి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డిలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలు అమలు చేస్తుందని వారు మండిపడ్డారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కుల ను కాల రాస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడులు కనుక అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందన్నారు. అలాగే సమ్మె చేసే హక్కు లేకుండా పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాటం నిర్వహించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికు ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. ఒకవైపున ధరలు ఆకాశాన్ని అందుతాయి మరోవైపున కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు ఎరువుల కొరత లేకుండా సరిపడ యూరియా అందించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం కాకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్ కెవిపిఎస్ మండల కార్యదర్శి అధ్యక్షులు కర్రోళ్ల ఎల్లయ్య తాడూరి నరేష్ వ్యవసాయ కార్మిక సంఘం ఉల్లంపల్లి సాయిలు సార్ల యాదయ్య కానుగుల రాజు ఎలక్ట్రానిక్ విద్యుత్ కార్మిక సంఘం సిహెచ్ నర్సింలు సున్నం యాదగిరి ఎస్ఎఫ్ఐ డివిజన్ తాడూరి భరత్ కుమార్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లెనిన్ రాజ్ కానుగుల రాజు సిఐటియు మండల కార్యదర్శి ఆరుట్ల రవీందర్ గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం కార్యదర్శి తాడూరి రాజలింగం రైతు సంఘం నాయకులు దాసరి బాలసామి బాలరాజు మేకల కృపాకర్ సార్ల నర్సింలు పాకనాటి యాదగిరి పుష్ప తాడూరి పద్మ నర్సింలు ఏం రాజు ఎల్లయ్య నర్సింలు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంతో..ఉపాధి కల్పన, సంపద సృష్టి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 9 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత.. మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లా లో ఘనంగా ప్రారంభమయ్యాయి అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్లో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల మొదటి రోజులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, మహిళా సంఘ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా... స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించదన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇందిర మహిళా శక్తి సంబరాలలో ఆటపాటలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన మహిళ లను ఆదర్శం గా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశ్యం తోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం... 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి.. సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 09 నుండి 11 వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో... మెదక్ నర్సాపూర్ నియోజకవర్గ వారీగా...వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబందించిన చెక్కుల పంపిణీ, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సంబరాల్లో..ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని... స్వయం సహాయక సభ్యులు ఆదర్శం గా తీసుకోని ఆర్థిక స్వాలాంబన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డిపిఎం యాదయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి మురళి , ఏ పి ఎమ్ వెంకటస్వామి, టీ.ఎం.సీ మెప్మా సునీత, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- విద్యా, వైద్యం ఉపాధి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలి
- చేర్యాలలో వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**చేర్యాల, జూలై 9 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చేర్యాల మండల కేంద్రంలో బుధవారం గాంధీ సెంటర్ నుండి వీరభద్ర కళామందిర్ వరకు సిఐటియు, ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో వామపక్ష ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలను మేధావులను, ప్రగతిశీల వాదులను కలుపుకొని మోడీ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, మోడీ విధానాలను వెనకకు నెట్టేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పోతిరెడ్డి రాజు, జంగిలి యాదగిరి, రేపాక కుమార్, నంగి కనకయ్య, దొండకాయల సంపత్, జక్కు కనుకయ్య, నరేష్, చిగుళ్ల నర్సయ్య, పోషమైన రాజయ్య, గూడెపు సుదర్శన్, ఎండి కరీం, మోకు ఇంద్రం, నాగపురి కనకయ్య, పోలోజు శ్రీహరి, వలబోజు నర్సింహ చారి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ముస్తాల ప్రభాకర్, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తుప్పర్తి రాజు,ఎండీ ఎజాస్ ,గుంద్ర రవీందర్, డి. రమేష్, గంధాల బాలు, కాసెట్టి ఆంజనేయులు, బండారి సిద్దయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, గర్నపల్లి చంద్రం, కొంగరి కృష్ణమూర్తి, దండబోయిన వెంకటేష్,గజ్జల సురేందర్, గూడెపు సంతోష, రాళ్లబండి చందు,బింగి పోషయ్య, గోగురు చంద్రకళ, చేర్యాల స్వామిదాసు, నూర్ బి, దొనికల కనకవ్వ, పోషబోయిన పరమశేఖర్, కర్రోళ్ల కనకవ్వ, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల సురక్ష జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, జూలై 9 (జనం సాక్షి) :** ప్రజల సురక్ష జీవనానికి జిల్లా పోలీసు యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో ఎన్నారై రామచంద్రారెడ్డి సహాయంతో ఆరు లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నూతన సీసీ కెమెరాలు టవర్ ను జిల్లా ఎస్పీ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు తాను ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని ఆయన అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం 24 గంటలు నిఘానేత్రంలో ఉండడం మంచిదన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరాలు యాక్సిడెంట్లను నియంత్రించవచ్చు అన్నారు. ఎన్నారై రామచంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో సహాయం చేశారని గుర్తు చేశారు. బిజినేపల్లి, తిమ్మాజిపేట, మండలాలకు సంబంధించి 400 సీసీ కెమెరాలు ఏర్పాటుకు గాను 17 సీసీ కెమెరాలు నేరాలు, యాక్సిడెంట్లు జరిగే ప్రాంతాలలో అమర్చారని మిగతా సీసీ కెమెరాలకు అన్సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 సీసీ కెమెరాలు ఇవ్వనున్నట్లు అదే విధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు 1,25,000 సి సి కెమెరాలక ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బిజినేపల్లి, మంగనూర్ గ్రామాల వ్యాపారస్తులు సీసీ కెమెరాలకు దాతలుగా ముందుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలు దాతలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు, వివిధ మండలాల ఎస్ఐలు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, నాయకులు అమృత్ రెడ్డి, వెంకటస్వామి, మిద్దె రాములు, సైదులు, బంగారి పర్వతాలు, ప్రవీణ్ రెడ్డి, నజీర్, పాషా, పరుశరాములు, శ్రీనివాస్ బహదూర్, వెంకట్ రెడ్డి, ముక్తార్, గోవింద నాయక్, కృష్ణారెడ్డి, ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, రామ్ చందర్, కొండన్న, పృథ్వీరాజ్, మిద్దె బంగారయ్య, అవంతి శంకర్, బాల్రాజ్, తిరుపతయ్య, గోవిందు రామకృష్ణ, జయకృష్ణ, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

- వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి, జూలై 9 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రుద్రారంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులలో బోధనకు సంబంధించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. విద్యార్థులకు ప్రశ్నలు సంధించి జవాబులు రాబట్టారు. విద్యార్థులు బాగా చదివారని అభినందించారు. అదేవిధంగా 10 వ తరగతికి సంబంధించిన పాఠ్యాంశాలు ఈ సంవత్సరములో జరిగే 10 వ పరీక్ష పేపర్లలో ఉండే మార్కుల గురించి విద్యార్థులతో చర్చించారు. నూతన పాఠశాల భవన నిర్మాణంకు సంబంధించి ఇంజనీర్ తో మాట్లాడి త్వరగా భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడానికి ఉపాధ్యాయులకు కృషి చేయాలి అన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు శంకర్, మీనా భవాని, వీణ,అనిత, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**తూప్రాన్, జూలై 9 (జనం సాక్షి) :** కార్మిక వ్యతిరేక నాలుగు రేపటి కోర్సు రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించి తుఫాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ లోని మున్సిపల్ ఆఫీసు నుండి వివిధ రంగాల కార్మికులత ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల చర్యలను అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. 2025-2026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. . ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 జులై 9న దేశవ్య సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు, సీఐటీయూ నాయకులు నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, బాబు,సురేష్, స్వామి,విజయలక్ష్మి, మాధవి,ఇంద్ర, లక్మి,మాధవి,,పలు రంగాల కార్మికులు పరిశ్రమల కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎస్పి యోగేష్ గౌతం




**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 9 (జనం సాక్షి) :** నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం పోలీసులకు సూచించారు. ఫి ర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యా దుదారుల బాధితులకు పోలీ స్ అండగా ఉన్నారనే నమ్మ కం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవ హారించాలని సూచించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ దామరగిద్ద పోలీస్ స్టేషన్ నుతనిఖీ చేశారు. పోలీ స్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంత రం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిస రాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలిం చి కేసుల వివరాలను తెలుసు కొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్ష న్ సెంటర్ సందర్శించి రికార్డు లను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహి స్తున్న పని తీరు, వారికీ ఏదై నా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీ స్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సంద ర్శించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసు లు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై రాజు, పోలీసు సిబంది ఉన్నారు.

# క్రమశిక్షణ అంకితభావంతో నిజాయితీగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి క్రైమ్, జూలై 9 (జనంసాక్షి) :** క్రమశిక్షణ అంకితభావంతో నిజాయితీగా విధులు నిర్వహించాలని, శాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్‌లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**బిజినేపల్లి, జూలై 9 (జనం సాక్షి) :** గ్రామాలలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో ఎన్నారై రామచంద్రారెడ్డి సహాయంతో ఆరు లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నూతన సీసీ కెమెరాలు టవర్లను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. తిమ్మాజిపేట్, బిజినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 400 సీసీ కెమెరాలు అవసరం ఉండగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే పది లక్షలు సీసీ కెమెరాలకు సహాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీసీ కెమెరాల వల్ల గ్రామాలలో నేరాల నియంత్రించవచ్చు అని తెలిపారు. ఈ సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని ప్రస్తుతం మహిళలపై అత్యాచారాలు, నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తాయని అన్నారు. సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరస్తుల్లో భయం పెరిగి ప్రజల్లో భద్రత పట్ల భరోసా ఉంటుందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఆయన అన్నారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను అమర్చుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని ఆయన అన్నారు. దుకాణ సముదాయాలలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పని చేస్తాయని ఆయన అన్నారు. తిమ్మాజిపేట, బిజినేపల్లి, గుమ్మకొండ, పాలెం, మమ్మాయిపల్లి, మంగనూర్ గ్రామాలలో బిజినేపల్లి పోలీస్ స్టేషన్ టవర్ కింద నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాస్ , సిఐ అశోక్ రెడ్డి, బిజినేపల్లి ఎస్సై శ్రీనివాసులు, వివిధ మండలాల ఎస్సైలు, ఏఎస్ఐలు కానిస్టేబుళ్లు, హోంగార్డ్స్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 9 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటి గ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఒక్కో మండ ల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలిం చారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికా రులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతు న్న కొత్తపల్లి మండలం ఇంటి గ్రేటెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. మండ ల కాంప్లెక్స్ బేస్ మెంట్ కంటే ఇటీవల వేసిన బీటీ రోడ్డు ఎత్తు కావడంతో కాంప్లెక్స్ భవనం కిందకు అవుతుం దని, రోడ్డుకు సమాన ఎత్తులో కాంప్లెక్స్ భవన బేస్ మెంట్ ను పెంచాలని అధికార పార్టీ నాయకులు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారిని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బేస్ మెంట్ ఎత్తు పెంచడం వీలవుతుందా అని పంచాయ తీరాజ్ అధికారులు అడిగా రు. నిబంధనల ప్రకారం ఎత్తు పెంచడం కుదరదని అధికా రులు స్పష్టం చేశారు. సమీ పంలోనే చెరువు ఉందని, ఆ చెరువు నీళ్లు కూడా మండల కాంప్లెక్స్ ఆవరణలోకి వచ్చే అవకాశం ఉందని నాయకు లు చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల రిపోర్ట్ తీసుకోవాలని, పంచా యతీ రాజ్ ఉన్నతాధికా రులకు ఈ విషయాన్ని తెలిపి పరిష్కార మార్గం చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ సంతృప్తి


గుండుమల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫైలెట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 129 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, దాదాపు 40 ఇళ్ల నిర్మా ణాలు ప్రారంభమయ్యాయి. వాటిలో ఆరు ఇండ్ల నిర్మాణా లు స్లాబ్ దశ కూడా పూర్త య్యాయి. 80 శాతం పనులు పూర్తయిన నాలుగు ఇందిర మ్మ ఇండ్ల లోకి వెళ్లిన కలెక్టర్ మిగతా గ్రామాలతో పోలిస్తే ఇక్కడ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతున్నాయని లబ్ధిదారులను ఆమె అభినం దించారు. గ్రామంలో ప్రారంభం కానీ మిగతా ఇండ్ల నిర్మా ణాలను కూడా త్వరగా మొద లు పెట్టాలని అధికారులకు సూచించారు.

### జూనియర్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన

కొత్తపల్లి మండలం భూనేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఆవరణలో కొనసాగు తున్న కొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. పను ల్లో వేగం పెరగాలని, నిర్మిత గడువు లోపు కళాశాల భవన నిర్మాణం పూర్తి కావాలని ఆమె ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో కొత్తపల్లి , గుండుమాల్ తహాసీల్దార్లు జయ రాములు, భాస్కర స్వామి, గుండుమల్ ప్రత్యేక అధికారి రెహామాన్, పీ ఆర్ డీఈ విలోక్, ఆయా మండలా ల ఎంపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

- రేవల్లి మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత
- పాల్గొన్న రేవల్లి డిఎస్పీ మండల కమిటీ సభ్యులు



**రేవల్లి, జూలై 9 (జనంసాక్షి) :** బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం రేవల్లి మండల జేఏసీ, డీఎస్పీ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు ఏర్పాటు చేయాలని రేవల్లి మండల ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కూర ఎల్ల స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెరుగుతుందని చదువు పై మరింత చూపించి, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూర ఎల్లస్వామి (బైండ్ల), ఉపాధ్యక్షులు గురగాళ్ల కురుమన్న మహారాజు, కోశాధికారి బోడ శ్రీను మహారాజు, కార్యదర్శి వడ్డేమాన్ సుల్తాన్ మహారాజు, దేవేందర్ మహారాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, జూలై 09(జనంసాక్షి) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థ చే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ యందు ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పిహెచ్డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నా నంటే తను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు. అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను మంత్రి సీతక్క, కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి చంద్రకళ, సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, డిఎస్ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై సీఎం ప్రత్యేక దృష్టి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆర్టికల్ - 275 నిధులు రూ.14 లక్షలతో ప్రైమరీ హెల్త్ సెంటర్లో నూతనంగా నిర్మించిన బర్త్ వెయిటింగ్ గదిని కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టిన తరువాత మునుపెన్నడూ లేనివిధంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, ఆసుపత్రులకు నిధుల కేటాయింపులు, నియామకాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని వివరాలను సక్రమంగా రికార్డులో రోజు వారిగా నమోదు చేయాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.

**భీమ్ ఘనపూర్ చెరువు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే..**

భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీమ్ ఘనపూర్ చెరువు నీటిని దిగువన ఉన్న పంట పొలాలకు బుధవారం నీటిపారుదల శాఖ ఈఈ ప్రసాద్ ఇతర అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు. ముందుగా అక్కడ తూము వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, చెరువులోకి పూలు చల్లారు. అనంతరం తూము గేట్ వాల్వ్ ను తిప్పి కిందికి నీటిని వదిలారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

**యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన ఎమ్మెల్యే..**

ఆజంనగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రవీణ్ ఇంటి వద్ద ఎమ్మెల్యే శాలువా కప్పి, కేకు కట్ చేసి విషెస్ తెలిపారు. ప్రవీణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# అన్ని సబ్జెక్టుల్లో రాణించాలి

**పదవ తరగతి పరీక్ష లో మంచి ప్రతిభను చూపించాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ ప్రతినిధి, జులై 9 (జనంసాక్షి) :** విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం ఇప్పగూడెం జడ్పీ సెకండరీ పాఠశాలను సందర్శించి 9,10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు. సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టు లు కష్టంగా ఉన్నాయి.. కెరియర్ లో ఎవరెవరు ఏమేం కావాలి అనుకుంటున్నారో.. ఒక్కొక్క విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని.. ఎక్కువ రీడింగ్ ప్రాక్టీస్ ఉండాలని విద్యార్థులకు, ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు పెట్టాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా.. పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని.. బియ్యం, కూరగాయలను బాగా కడగాలని..వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు జి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే బిజెపి మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం



**చెన్నూర్, జూలై,9 (జనం సాక్షి):** దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా ప్రజా కార్మిక సంఘాలు రావి చెట్టు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంఖ్య రవి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో స్వదేశీ,విదేశీ పారిశ్రామిక వేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని, ఎనిమిది గంటలు పని దినాలను 10 గంటలకు పెంచి పని భారాన్ని కార్మికులకు పెంచిందని, యూనియన్లు పెట్టుకునే హక్కును కూడా లేకుండా చేసిందని కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను న్యాయస్థానాల తీర్పును చెత్తబుట్టలో పడేస్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గాన్ని బలి పశువుగాచేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని కార్మికుల కడుపు కొట్టి కార్పోరేటర్లను మేపే కుట్రలు చేస్తున్నాయి. బీజేపీ మోడీ, కాంగ్రెస్ సర్కారుల దారి ఒకటేనని అన్నారు. కార్మిక సంక్షేమం, భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిపిఎం చెన్నూరు ఏరియా కార్యదర్శి, ఎర్మ పున్నం ఆదివాసి జిల్లా కార్యదర్శి, రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, కావేరి రవి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు,సమ్మక్క సరిత మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు, శారద పద్మ ప్రవీణ అంగన్వాడి యూనియన్ ఏరియా నాయకులు,సరోజ లక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, సురేష్ ఐకెపి వివో ఏల సంఘం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, బండారి రాజేశ్వరి నాగజ్యోతి మహిళా సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రన్న మత్స్యకారుల సంఘం నాయకులు రమేష్ ఆదివాసి సంఘం నాయకులు తిరుపతి రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అధ్యాపకునికి డాక్టరేట్ ఘనంగా సన్మానం



**భీమదేవరపల్లి, జూలై 9(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో గణిత శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న రవీందర్ రెడ్డి డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఫజ్జీ వాతావరణంలో నిర్ణయాల తీసుకునే ఆప్టిమైజేషన్ సమస్యల గణిత నమూనాలపై" సిద్ధాంత గ్రంథం రాసిన రవీందర్ రెడ్డికి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను మంజూరు చేసింది. ఇందుకోసం జూలై 7న జరిగిన 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహమాన్,ఇతర అధ్యాపకులు కలిసి రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఇది గర్వించదగిన సందర్భమని వారు పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకాలను విస్తృత ప్రచారం గావించాలి



**జనగామ ప్రతినిధి, జులై 9(జనంసాక్షి) :** బుధవారం కలెక్టరేట్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఇందిర మహిళా శక్తి పథకాల ప్రచారం కొరకు ఏర్పాటుచేసిన వాహనానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం తో ప్రభుత్వ అందించనున్న తోడ్పాటుతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలను చేపట్టి సాధికారిత సాధించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలు సంఘాలు గా ఏర్పడి బస్సులు, పెట్రోల్ బంకు వంటి వ్యాపార రంగాలలో ముందడుగు వేశారని, సాధికారిత దిశగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. మహిళలు తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని తోడ్పాటు అందిస్తే తప్పకుండా రానిస్తారనేది ప్రభుత్వ ఉద్దేశంగా తెలియజేశారు. ఈ సమాచారాన్ని గ్రామ ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించేందుకు ఈ ప్రచార కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లవి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**పథకాల అమలులో పారదర్శకత అవసరం**

**ఎంపీ గోడం నగేష్**



**నిర్మల్ బ్యూరో, జూలై 9 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సమర్థవంతంగా అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి,పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,అవి పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు చేయాలనీ స్పష్టం చేశారు. ఆర్టికల్ 275(1), సీసీడీపీ (కంప్రహెన్సివ్ కన్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్),ఎంపీసీ (మిషన్ ఫర్ ప్రొటీన్ చెయిన్)వంటి పథకాల కింద జిల్లాకు వచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని ఆదేశించారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రతి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు,అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించాలనీ,నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు వేగంగా పూర్తిచేయాలనీ స్పష్టం చేశారు.అన్ని ఇంజినీరింగ్ శాఖలు,ఇతర సంబంధిత శాఖలతో సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అధికారులంతా ప్రతి పనిని స్వయంగా తనిఖీ చేసి, పనులన్నింటినీ పారదర్శకంగా,నాణ్యతతో పూర్తిచేయాలని,అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళికాబద్ధంగా, సమగ్రంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి అమృత్ 2.0, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన,పీఎం శ్రీ పథకాలకు గుణాత్మకంగా అమలు చేయాలన్నారు. విద్యాశాఖలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు,అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని,విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పేర్కొన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరేందుకు అమలు బాధ్యత అధికారులపై ఉన్నదని స్పష్టం చేశారు. అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా అభిలాష అభినవ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజిఎన్ఆర్ఇజిఎస్)కింద అర్హులైన ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో మొత్తం 926 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని,ఇందులో 201 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో,367 ప్రైవేట్ భవనాల్లో, 358 పాఠశాల భవనాల్లో అనుబంధంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. నూతనంగా 36 అంగన్వాడీ భవనాలు (ప్రతి మండలానికి 2 చొప్పున) నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఇప్పటివరకు 20 భవన నిర్మాణాలు పూర్తి అయినాయని, మిగితా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో 600 మహిళా సంఘాలకు రూ.58 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 130 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, వాటిలో 36 భవనాలకు అనుమతులు మంజూరు అయినాయని తెలిపారు. ఇప్పటివరకు 10 భవనాల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి 1 కోటి 13 లక్షల నిధులను ఖర్చుచేయడం జరిగిందని వివరించారు. అభివృద్ధిని కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్), పవార్ రామారావు పటేల్ (ముధోల్),వెడ్మా బొజ్జు పటేల్(ఖానాపూర్), అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా స్టేట్ లెవెల్ గర్ల్స్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

**రామకృష్ణాపూర్, జూలై 09 (జనంసాక్షి):** గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిఈటి లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

**ఇసుక రవాణా, లోడింగ్‌కు ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**స్టేషన్ ఘన్పూర్, జూలై 09 ( జనం సాక్షి ) :** మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని,ఇసుకరవాణా, లోడింగ్ కి ఎక్కువ ఛార్జ్ చేస్తే, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను,ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఇసుక,కంకర తదితర విషయాలలో అధిక ధరలతో ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్ పీడీ మాతృ సింగ్ తో కలిసి పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటినిర్మాణం పనితీరుగురించి, ఇసుక, సిమెంట్, కంకర ఎక్కడి నుంచి తెచ్చారు, ఎంతకు తెచ్చారు అని లబ్ధిదారున్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక, కంకర, స్టీల్ పేరుతో లబ్ధిదారుల దగ్గర నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఇంటి నిర్మాణాలకు సరిపోను ఇసుక స్టేషన్ ఘన్పూర్ డివిజన్లోని కొత్తపల్లి, తాటికొండ రీచులలో సమృద్ధిగా ఉందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ది అన్నారు.ఇసుకలోడింగ్,రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారుడు చెల్లించాల్సిఉంటుందన్నారు.ఈవిషయం లో వారి నుండి అధిక మొత్తం వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దశల వారీగా పూర్తి చేసుకున్న నిర్మాణాలకు, ప్రతీ సోమవారం లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. ఇసుకను వేగవంతంగా లబ్ధిదారునికి అందించేందుకు కూపన్స్ విధానము అమలుపరుస్తున్నామని, మరింత వేగవంతం చేసేందుకు మొబైల్ ద్వారా కూడా కూపన్ లు ఇచ్చేవిధంగా వెసులుబాటు కల్పిస్తామన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ హౌసింగ్ పీడీ, తాసిల్దార్,ఎంపీడీవో, అధికారులతో వివిధ అంశాల పైన కలెక్టర్ రివ్యూ చేసి పలు సూచనలు ఇచ్చారు. మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సిబ్బంది ని నియమించి,ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షణ చేపించాలన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే ట్రేడ్ లైసెన్స్,అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ రెంట్, ప్రాపర్టీ టాక్స్,హాస్పిటల్,రెస్టారెంట్,తదితర కమర్శియ ల్ రెంట్,వాటర్ టాక్స్ లక్ష్యానికితగ్గట్టు వసూలు కావా లన్నారు. శానిటేషన్ కి మొట్ట మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ లో ఏమైన సమస్యలు ఉన్నాయాఅని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకన్న, తాహసి ల్దార్ వెంకటేశ్వ ర్లు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, ఎంపీడీవో విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు. విద్యా ర్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ఇప్పగూడెం జడ్పీ సెకండరీ పాఠశాలను సందర్శించి 9,10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. టీబి రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత, పీహెచ్ఎన్. రమణ, ఫార్మసిస్ట్ ప్రఫుల్ల,ల్యాబ్ టెక్నీషియన్ మహేష్,ఎంపీహె చ్ఎస్ పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 10 జూలై 2025

# కల్లూరులో గంజాయి విక్రయదారులు ముగ్గురు నిందితుల అరెస్ట్

- 24,600 వేల విలువైన 822 గ్రాముల గంజాయి
- రెండు ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు



**కల్లూరు, జూలై 9 (జనం సాక్షి) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో గంజాయి మత్తుకు అలవాటు పడిన పలువురికి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద 24,600 రూపాయల విలువ కలిగిన 822 గ్రాముల ఎండు గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు తెలిపారు.బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు ఎసిపి అనిశెట్టి రఘు, రూరల్ సీఐ ముత్తు లింగయ్య, కల్లూరు ఎస్సై దుద్దుకూరి హరిత లతో కలిసి సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం03:30 గంటల సమయంలో స్థానిక ఎస్సై డి హరిత, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణములో పెట్రోలింగ్ చేస్తున్న తరుణంలో కల్లూరు నుంచి లక్ష్మీపురం వెళ్లే రోడ్డు, కార్నర్ సమీపంలోని సత్తేరు కుంట చెరువు కట్టవద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదముగా తిరుగుతున్నారు. పోలీస్ వారి వాహన సైరన్ విని, ఒక్కసారిగా కంగారు పడి, రెండు ద్విచక్ర వాహనాలమీద పారిపోబోతుండగా పోలీస్లు వెంబడించి పట్టుకుని విచారించగా కల్లూరుయుపిఎస్ రోడ్డు కు చెందిన షేక్ హమీద్, మణుగూరు సాయి నగర్ కు చెందిన హబీబ్ పాషా, మణుగూరు లోని పద్మ గూడెం చెందిన మిడియం గోవిందు లుగా తెలియపరిచారు. ముగ్గురూ వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి గత కొంత కాలముగా ప్రభుత్వం చేత నిషేదించబడిన గంజాయిని ఒడిషా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లా కి చెందిన కెందుగూడ గ్రామానికి వెళ్లి అక్కడ సన్నీ అనే వ్యక్తి వద్ద ఒక కేజి గంజాయి 3500రూపాయలకు కొనుగోలు చేసేవారని తెలిపారు. గంజాయిని కొంత వారు త్రాగడానికి ఉంచుకుని, గంజాయి త్రాగే అలవాటు ఉన్న స్నేహితులకి, స్నేహితుల ద్వారా పరిచయమైన వారికి చిన్న చిన్న పోట్లాలలో చుట్టి 200-నుంచి300 రూలకి విక్రయించేవారని తెలిపారు.,కల్లూరుకి చెందిన హమీద్ స్నేహితులు గంజాయి త్రాగే అలవాటు ఉన్న యువకులు ఎంతైనా డబ్బు పెట్టి గంజాయి కొనడానికి సిద్దంగా ఉండడముతో గంజాయిని పెద్దమొత్తంలో తెచ్చి అమ్మితే మంచి లాభాలు వస్తాయి అని గ్రహించి 10 రోజుల క్రితం హమీద్, హబీబ్ మిడియం గోవిందులు రెండు మోటర్ సైకిల్స్ పై ఒడిషా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లా, కేందుగూడ కి వెళ్లి సన్నీ వద్ద నుండి సుమారు నాలుగు కిలోల గంజాయి కొనుగోలు చేసి తెచ్చారు. దానిలో, హమీద్ రెండు కిలోలు తీసుకోగా, మిగిలిన ఇద్దరు ఒక్కొక్కరు కిలో పాకెట్ తీసుకున్నారు. ఎండు గంజాయిని చిన్న చిన్న పేపర్ పోట్లాలుగా చేసి రూ 300 కు ఒక పాకెట్ చొప్పున అమ్మినారు. ఇంకా హమీద్ వద్ద కొంత గంజాయి మాత్రమే మిగిలి ఉంది.ఇక్కడ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో హమీద్ ఈ విషయాన్ని హబీబ్ గోవిందు లకు తెలిపాడు .వారు తమ ఇద్దరి వద్ద కలిపి ఇంకా అరకిలో పైనే గంజాయి ఉందని చెప్పగాదానిని కల్లూరు తెస్తే ఇక్కడ వెంటనే అమ్మి వచ్చిన డబ్బులతో మరల ఒరిస్సా వెళ్లి కొనుక్కోని వస్తామని చెప్పడం జరిగింది. ఇరువురు వారి వద్ద మిగిలి ఉన్న గంజాయిని తీసుకొని మోటార్ సైకిల్ పై మంగళవారం ఉదయం కల్లూరుకు రాగా, హమీద్ ద్విచక్ర వాహనం పైన కల్లూరు గ్రామ శివారుప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయం వెనుక వైపు గల చెరువు కట్ట, లక్ష్మీపురం రోడ్డు వద్దకు వచ్చి, వారిని కలిసి వారి వద్ద నుండి గంజాయి తీసుకుందామనే లోపే పోలీస్లు ఎటాక్ చేసి వారి ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. హమీద్ వద్ద గంజాయి కొనుగోలు చేసిన తల్లాడ, కల్లూరు, పెనుబల్లి , మండలాలకు చెందిన19 మంది కస్టమర్స్ కోసం సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్యఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి సేవించే వారి పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత గంజాయి ఇతర చెడు వ్యసనాల బారిన పడి మంచి బవిష్యత్తు పాడుచేసుకోవద్దని సూచించారు .నిషేదిత గంజాయి, డ్రగ్స్ అమ్మేవారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే వారి సమాచారం తెలిస్తే ప్రజలు నిర్భయంగా పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

# నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

- నిమ్జ్‌కు 3,240 ఎకరాల భూమి అవసరం
- ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి సేకరణ
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 9 (జనం సాక్షి) :** జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్-1కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు . భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

## 8కోట్ల తో స్మార్ట్ సిటీ లో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు



**సంగారెడ్డి టౌన్, జూలై 9 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్మార్ట్ సిటీలో భాగంగా 8కోట్ల నిధులతో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో పట్టణం లోని 38వార్డులలో ఏర్పాటు చేయనున్న నూతన సీసీ కెమెరా పనులను జిల్లా ఎస్పీ కార్యాలయం చౌరస్తా వద్ద పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి. కార్యక్రమంలో డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టౌన్ సీఐ రమేష్ కుమార్, ట్రాఫిక్ సీఐ రామకృష్ణరెడ్డి, మున్సిపల్ డి ఇ రఘుకుమార్, కాంగ్రెస్ నాయకులు రఘుగౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ , ఆటోమేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేషన్ హెడ్ సంతోష్ రెడ్డి, టెక్నీకల్ మేనేజర్ నాగరాజు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ పథకాలలో పురోగతి సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ బ్యూరో, జూలై 9 (జనంసాక్షి) :** అన్ని ప్రభుత్వ పథకాలలో పురోగతి సాధించేలా ఎంపీడీఓ లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, ఏపీఓ లతో వివిధ అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అతిసారం, నీటి వల్ల సంక్రమించే వ్యాధులు పెరగకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీలదేనని దీనిని ఒక సవాల్ గా తీసుకొని ఎక్కడా పారిశుధ్య లోపం కారణంగా జబ్బులు రాకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్లు, ఇతర పనులకు సంబంధించి నిర్దేశించిన ప్రణాళికలను, నిర్దేశించిన సమయంలో పారదర్శకంగా సమర్పించాలని, ఆయా పనులలో పురోగతి సాధించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఉపాధి హామీ పథకం కింద ప్రతి పాఠశాలలో సోక్ పిట్లు నిర్మించాలని, దీని ద్వారా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రతి పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో న్యూట్రి గార్డెన్ లను చేపట్టాలని, ఇందుకుగాను మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటింటికి మొక్కలు ఇచ్చే కార్యక్రమాన్ని మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఇచ్చేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. వన మహోత్సవం లో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, ఇందుకు గాను ఈ నెలాఖరు లోపు గుంతలు తవ్వకాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఉద్యాన తోటల పెంపకంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1237 ఎకరాలు మాత్రమే గుర్తించడం జరిగిందని, సన్న, చిన్నకారు రైతులు తోటలు పెంచుకునేలా గుర్తించి తక్కిన లక్ష్యాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అంతే కాకుండా ఉపాధి హామీ సోషల్ ఆడిట్,



ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పేమెంట్లు తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు



**రామన్నపేట, జూలై 9 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం రామన్నపేట పట్టణ కేంద్రంతో పాటు సిరిపురం, కొమ్మాయిగూడెం,దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉంది. ఇందిరమ్మ రాజ్యాంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల నేరవేరుతుందని అన్నారు.గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదని,మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం ఇస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వారికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి విడిపించాలి

- తలకొండపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ సంతోష్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**తలకొండపల్లి, జూలై 9 (జనంసాక్షి) :** గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు 1987 సంవత్సరంలో వెంకట్రావుపేట గ్రామంలో ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ నిర్మించడం కొరకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసుకుని తన పేరు మీద మార్చుకున్న వ్యక్తి నుండి స్థలాన్ని విడిపించాలని ఇంచార్జ్ తహసిల్దార్ సంతోష్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో బీసీల అభివృద్ధి కొరకు దాదాపు 38 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని అక్రమంగా తన పేరు మీద చేసుకుని మోసం చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు సహకరించాలని గ్రామస్తులు బుధవారం ఇంచార్జ్ తాహసిల్దార్ సంతోష్‌ను కోరారు.ఇట్టి ఫిర్యాదును స్వీకరించిన తాహసిల్దార్ రెవిన్యూ అధికారులను స్థల పరిశీలనకై పంపించి నిజ నిర్ధారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ సర్పంచ్ హైమావతి రమేష్,లక్ష్మయ్య,యాదయ్య, మల్లయ్య, అసద్, తోట సాధనమ్మ, లక్ష్మమ్మ,రాములమ్మ, బోదాసు లక్ష్మమ్మ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి

- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్‌పేట, జూలై 9 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శ్రీ బలబీమా న్యూస్ ఛానల్,మా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పలకలు,ఐడి కార్డులు,టై,బెల్టు, బూట్లు,సీసీ కెమెరాలు, పేరేడ్ డ్రమ్స్, బ్యాగులు అందజేశారు. అనంతరం కోడంగల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సవిత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో అధికారులు,నాయకులు మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాన వక్త భాస్కర యోగి మాట్లాడుతూ విద్యార్థులకు కుటుంబ సభ్యులు సైతం జ్ఞానం అందివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ యాదవ్, సీఐ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్,టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,ఎంఈవోలు హరిలాల్,రాంరెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సిసి రామచంద్రయ్య మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా పోలీస్ పనితీరు భేష్..

- పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం మంచి ఆలోచన
- ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి
- మల్టీజోన్-2 ఇన్చార్జ్ ఐజీ తప్సీర్ ఇక్బాల్



**సూర్యాపేట ప్రతినిధి, జూలై 9 (జనంసాక్షి) :** జిల్లాల సందర్శనలో భాగంగా బుధవారం మల్టీ జోన్ 2 ఇన్చార్జి ఐజీ తప్సీర్ ఇక్బాల్ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు.ముందుగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు గౌరవ వందనంతో ఆయనకు స్వాగతం పలికారు. పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం సిఐలు, డీఎస్పీలతో సమావేశం నిర్వహించారు.జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రాంతాలు, ప్రముఖ వృత్తులు, జనాభా, రాజకీయ పరిస్థితులు, ఈ సంవత్సరంలో నమోదైన నేరాలు వాటి తీరుతెన్నులు, నేరాల నివారణలో జిల్లా పోలీసు ప్రణాళిక, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపటానికి తీసుకోబోతున్న చర్యలు, పోలీసు ప్రజా భరోసా, ప్రజా అవగాహన చైతన్య కార్యక్రమాలు, కళాబృందం, షీ టీమ్స్, భరోసా టీమ్స్ మొదలగు అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ నరసింహ వివరించారు.కేసుల నమోదు, ఫిర్యాదుల నిర్వహణ, పోలీస్ ప్రజా భరోసా, పబ్లిక్ ఫీడ్ బ్యాక్, కోర్టు మానిటరింగ్, డయల్ 100 స్పందన, ఎన్ఫోర్స్మెంట్, ప్రజా అవగాహన కార్యక్రమాలు, పోలీసు పని తీరు, కేసు దర్యాప్తు, నైపుణ్యాలను ఐజీ పరిశీలించారు.పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఐజీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ నేరాల నివారణలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, కేసుల దర్యాప్తులో నైపుణ్యం చూపాలని ఆదేశించారు.నేరాల నివారణకు ముందస్తుగా పని చేయాలని, క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు, సమస్యాత్మక విషయాలపై దృష్టి పెట్టాలని, గ్రామ పోలీసు అధికారిని యాక్టీవ్ చేసి గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల అక్రమ రవాణా జరగకుండా చూడాలని, బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలన్నారు.జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పిలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీధర్ రెడ్డి, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రక్షణ చట్టాలను తీసుకురావాలి

- ఆమనగల్ బ్లాక్ టీడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు దరువుల శంకర్





తలకొండపల్లి, జూలై 9 (జనంసాక్షి) : దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని ఆమనగల్ బ్లాక్ స్థాయి టిడబ్ల్యూజేఎఫ్ సంఘం అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు.జర్నలిస్టుల ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ,ఆమనగల్ బ్లాక్ స్థాయి వర్కింగ్ జర్నలిస్టులు సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు.వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఆమనగల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ బ్లాక్ స్థాయి అధ్యక్షులు దరువుల శంకర్ మాట్లాడుతూ...వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు.అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు.అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్,ల పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు.జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు చెల్లింపులు,దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని,అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటును తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు.వీటితో పాటు అటాక్స్ కమిటీలు,ఇతర ప్రభుత్వ కమిటీల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ,26 వేలు కనీస వేతనం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు తిరుపతి, అజీమ్, ఇమ్రాన్, తూర్పు శ్రీను, సిఐటియు రాష్ట్ర నాయకులు రామ్మోహన్,కానుగుల వెంకటయ్య,పెంటయ్య,కార్మిక సంఘం నాయకులు జహంగీర్, కృష్ణయ్య, సురేందర్, యాదయ్య, అలివేలు,రవి, సుధాకర్, కార్మిక సంఘాల నాయకులు, వివిధ విభాగాలలో పని చేస్తున్న కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




# నష్టాల్లో ముగిసిన సూచీలు

## మదుపర్ల అప్రమత్తత..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భారత్‌- అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంపై సస్పెన్స్ కొనసాగుతుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. మరికొన్ని రోజుల్లో క్యూ1 ఫలితాల సీజన్ కూడా ప్రారంభం కానుండడం కూడా మార్కెట్‌పై ఒత్తిడి పెంచింది. అదే సమయంలో సూచీలను ముందుకు తీసుకెళ్లే పాజిటివ్ అంశాలేవీ పెద్దగా లేకపోవడంతో సూచీలు డీలాపడ్డాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ మళ్లీ 25,500 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం



83,625.89 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,712.51) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఆఖర్లో మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 83,382.28 - 83,781.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 176.43 పాయింట్ల నష్టంతో 83,536.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 46.40 పాయింట్ల నష్టంతో 25,476.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, రిలయన్స్, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3297 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## కుప్పకూలిన వేదాంత షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రేంజిబౌండ్ సెషన్ తర్వాత దిశా సంకేతాలు లేకపోవడంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు నష్టాల వద్ద స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 176.43 పాయింట్లు (0.21 శాతం) క్షీణించి 83,536.08 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 46.4 పాయింట్లు లేదా 0.18 శాతం క్షీణించి 25,476.10 వద్ద ముగిశాయి. విస్తృత మార్కెట్లలో, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 0.13 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.59 శాతం పెరిగాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ రియల్టీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ వరుసగా 1.49 శాతం, 1.4 శాతం, 1.25 శాతం నష్టపోయాయి.

చైనా టెకీలు వెళ్లిపోయినా పర్లేదు..

# భారత్‌లో ఐఫోన్ 17 ఉత్పత్తి యధాతథం

**జనంసాక్షి:** యాపిల్ వెండార్ల ప్లాంట్లలో పని చేసే చైనా టెకీలు స్వదేశాలకు వెళ్లిపోయినా భారత్‌లో ఐఫోన్ 17 ఫోన్ల ఉత్పత్తి ప్రణాళికలు యథాతథంగానే కొనసాగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనా నుంచి, ఐఫోన్ల తయారీలో కీలకమైన యంత్రపరికరాల దిగుమతులు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డట్లు వివరించాయి. భారత్‌లో ఫాక్స్‌కాన్, టాటా ఎల్రక్టానిక్స్ సంస్థలు యాపిల్ ఫోన్లను తయారు చేస్తున్నాయి. గత రెండు నెలలుగా ఫాక్స్‌కాన్ ఇండియా యూనిట్లలో పని చేస్తున్న వందలకొద్దీ చైనా నిపుణులు స్వదేశానికి వెళ్లిపోయినట్లు సమాచారం. వీరంతా అసెంబ్లీ లైన్స్, ఫ్యాక్టరీ డిజైన్, ఇతరత్రా సిబ్బందికి శిక్షణనిచ్చే విధులు నిర్వర్తించేవారు. దీనితో ఐఫోన్ల తయారీపై ప్రతికూల ప్రభావం పడొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ, భారత్‌లో ఐఫోన్ల ఉత్పత్తిని 3.5-4 కోట్ల స్థాయి నుంచి ఈ ఏడాది 6 కోట్లకు పెంచుకోవాలన్న యాపిల్ టార్గెట్‌లో ఎలాంటి మార్పు లేదని సంబంధిత వర్గాలు వివరించాయి.



క్రెడిట్ కార్డును ఉపయోగించకుండా

# ఎంత కాలం ఉంచొచ్చు?




**జనంసాక్షి:** గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, పట్టణ ప్రాంతాల్లో క్రెడిట్ కార్డులను ఉపయోగించే వారు ఎక్కువే. కిరాణా సామాగ్రి, ఆహారం, ప్రయాణాలు, యుటిలిటీస్, వినోదం, ఆన్‌లైన్ లావాదేవీలు వంటి నిర్దిష్ట ఖర్చులు చేసే వారికి క్రెడిట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయి. కొంతమంది అన్ని ఖర్చు అవసరాలకు ఒకే క్రెడిట్ కార్డ్‌ను కలిగి ఉంటుంటారు. కొంత మంది రివార్డ్స్, క్యాష్‌బ్యాక్‌లు, ఇతర ప్రయోజనాలను పొందడానికి బహుళ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగిస్తారు. బహుళ కార్డులు తీసుకున్నవారు వాటిని కొన్నాళ్ల పాటు ఉపయోగించని సందర్భాలు ఉంటాయి. అయితే, కార్డును ఉపయోగించనప్పుడు ఎంత కాలం పాటు కార్డు పనిచేస్తుందో చూద్దాం. అలాగే, ఇలాంటప్పుడు కార్డు క్లోజ్ చేస్తే కలిగే లాభ, నష్టాలను ఇక్కడ తెలుసుకుందాం.

### కార్డు ఉపయోగించకపోతే..

మీరు క్రెడిట్ కార్డును పొంది, దాన్ని ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉపయోగించకపోతే..బ్యాంకు, ఈ విషయాన్ని మీకు తెలియజేస్తుంది. ఆ తర్వాత మీరు ఈ విషయంలో స్పందించకపోతే క్రెడిట్ కార్డు ఖాతాను మూసివేసే ప్రక్రియను ప్రారంభిస్తుంది. 30 రోజుల వ్యవధిలోపు కార్డుదారుడి నుంచి ఎటువంటి సమాధానం రాకపోతే కార్డుకు సంబంధించిన అన్ని బకాయిలు వసూలుజేసి కార్డును మూసివేయొచ్చని ఆర్‌బీఐ నిబంధనలు గతంలోనే తెలిపాయి. క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేసిన తరువాత, క్రెడిట్ కార్డ్ ఖాతాలలో అందుబాటులో ఉన్న (ఏదైనా) క్రెడిట్ బ్యాలెన్స్ కార్డుదారుడి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేస్తారు. ఒకవేళ కార్డుదారుడే కార్డు ఖాతాను మూసివేయాలనుకుంటే, అందుకు బ్యాంకులు తగిన అవకాశాలను కలుగజేసాయి. హెల్ప్‌లైన్, ప్రత్యేక ఇ-మెయిల్-ఐడి, ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్-యాప్ లేదా మరేదైనా మోడ్ వంటి బహుళ మార్గాల ద్వారా క్రెడిట్ కార్డ్ ఖాతాను మూసివేయడానికి అభ్యర్థనను సమర్పించే అవకాశం కార్డుదారులకు ఉంది. బ్యాంకులు, ఈ మూసివేత అభ్యర్థనను పోస్ట్ ద్వారా లేదా మరే ఇతర మార్గాల ద్వారా పంపమని పట్టుబట్టకూడదు. దీని వల్ల అభ్యర్థన అందడం ఆలస్యం కావచ్చు. కార్డుపై బకాయిలు లేనప్పుడు కార్డు జారీ చేసినవారు ఏడు పని దినాలలోపు మూసివేత ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైతే, ఖాతా క్లోజ్ చేసే వరకు కార్డుదారుడికి ప్రతీ రోజుకు రూ.500 జరిమానా చెల్లించవలసి వస్తుంది.

### స్కోరుపై ప్రభావం

ఉపయోగించని క్రెడిట్ కార్డ్‌లు యాక్టివ్‌గా ఉన్నంత కాలం అవి మీ క్రెడిట్ స్కోర్‌పై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. మొత్తం క్రెడిట్ పరిమితిని ఉపయోగించలేదు కాబట్టి, ఇది మీ క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో(%జఖ=%)ను తగ్గిస్తుంది. ఇది క్రెడిట్ స్కోర్‌లో కీలకమైంది. అయితే, మీకు రూ.1 లక్ష పరిమితి గల రెండు కార్డులుంటే, మీకు అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి రూ.2 లక్షలు. బ్యాంకులు 30 శాతం సీయూఆర్ పరిమితిని ఆదర్శంగా చూస్తాయి కాబట్టి, మీరు బిల్లింగ్ సైకిల్‌లో రూ.60 వేల వరకు ఖర్చు చేయొచ్చు. కానీ, మీరు ఒక కార్డును క్లోజ్ చేస్తే మీ అన్ని ఖర్చులు ఒక కార్డు మీద జరుగుతాయి కాబట్టి, మీ పరిమితి రూ.1 లక్షకు తగ్గుతుంది. సీయూఆర్‌ను పరిమితుల్లో ఉంచడానికి మీరు బిల్లింగ్ సైకిల్‌లో రూ.30 వేల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. దాటితే, క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడుతుంది.

### యాక్టివ్ క్రెడిట్ కార్డు

క్రెడిట్ కార్డును మూసివేయడం కన్నా యాక్టివ్‌గా ఉంచడమే మంచిది. కనీసం ఏడాదికి ఒక్కసారి కార్డును ఉపయోగించి ఒక లావాదేవీని చేసినా ఖాతాను యాక్టివ్‌గా ఉంచడానికి సరిపోతుంది. ఉదాహరణకు, మీకు ప్రయాణ ఖర్చులపై రివార్డ్స్ అందించే క్రెడిట్ కార్డ్ ఉంటే, మీరు వార్షిక సెలవుల్లో దాన్ని ఉపయోగించవచ్చు. ఈ విధంగా, మీరు కార్డును యాక్టివ్‌గా ఉంచుకోగలుగుతారు. దానితో వచ్చే రివార్డులు, పెర్క్‌లను కూడా పొందుతారు. ఇంకా చిన్న లావాదేవీలు చేయడానికి మీ క్రెడిట్ కార్డ్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించడం మంచి ఆలోచన. మీ ఫోన్ బిల్లు, విద్యుత్ బిల్లు లేదా ప్లాట్‌ఫాం సబ్‌స్క్రిప్షన్ వంటి చెల్లింపులు చేయడానికి కార్డును యాక్టివ్‌గా ఉంచొచ్చు.

### మూసివేయడానికి కారణాలు

క్రెడిట్ కార్డును మూసివేయడానికి బలమైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే ఆ పని చేయడం మేలు. మీకు పెద్ద మొత్తంలో బకాయి ఉండి, చెల్లింపు చేయడం కష్టంగా అనిపిస్తే కార్డును మూసివేయవచ్చు. అటువంటి సందర్భంలో, మీరు తక్కువ వడ్డీ రేటుతో వ్యక్తిగత రుణం లేదా సెక్యూర్డ్ రుణం తీసుకొని కార్డ్ ఖాతాను క్లోజ్ చేయడం మంచిది. మీకు ఇకపై అవసరం లేని అనేక క్రెడిట్ కార్డులు ఉంటే ఆ క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేయడాన్ని కూడా పరిగణించవచ్చు. అధిక వార్షిక రుసుములు ఉన్న క్రెడిట్ కార్డులు కూడా మూసివేయడానికి అనువైనవి.

### కార్డుతో ప్రయోజనాలు

కార్డును మూసివేయడం కన్నా యాక్టివ్‌గా ఉంచితే ప్రయోజనాలు ఏమన్నా ఉన్నాయా అనేది తెలుసుకోవడం చాలా అవసరం. మీరు క్రెడిట్ కార్డుకు సంబంధించిన మొత్తం బిల్లులను సకాలంలో చెల్లిస్తుంటే, దానిని మూసివేయడంలో అర్థం లేదు. ఆ ఖాతా ఆధారంగా మీరు అధిక క్రెడిట్ స్కోరుతో పాటు మెరుగైన రుణ నిబంధనలను పొందగలుగుతారు. అవసరమైతే కొత్త క్రెడిట్ కార్డును మూసివేసి పాతదాన్ని కొనసాగించడం కూడా మంచిది. కొత్త కార్డుతో పోలిస్తే, పాత కార్డుకు సంబంధించిన క్రెడిట్ హిస్టరీ సుదీర్ఘమైనది. మంచి క్రెడిట్ హిస్టరీని కొనసాగించడం వల్ల మెరుగైన క్రెడిట్ స్కోరుతో భవిష్యత్తులో అనేక ఆర్థిక ప్రయోజనాలు పొందొచ్చు. మీకు బ్యాంకుతో దీర్ఘకాలిక సంబంధం ఉన్నప్పుడు, మీకు సకాలంలో చెల్లింపులు, డిపాజిట్లు, ఉపసంహరణలు మొదలైన వాటికి రుజువు ఉంటుంది. అటువంటి క్రెడిట్ కార్డును మూసివేయడం అంటే మంచి ఆర్థిక చరిత్రను మీకు మీరు తొలగించుకోవడమే. మీకు సత్వర చెల్లింపులతో సుదీర్ఘ క్రెడిట్ చరిత్ర ఉంటే, మీ క్రెడిట్ స్కోరు, అనుకూలమైన నిబంధనలపై రుణాలు పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.

## ఊగిసలాడుతోన్న పసిడి

**ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర(%ఒశీఋఎ +శీశ్రీఎ =ఞ్వ%) నిన్నటి సెషన్‌లో పెరిగి తిరిగి ఈరోజు మళ్లీ ధరలు తగ్గుముఖం పట్టాయి. మంగళవారంతో పోలిస్తే బుధవారం పసిడి ధర పడిపోయింది.**

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.60 | ₹ 5.62 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|
| ₹ 90,600 | ₹ 98,840 |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,19,900

# కుబేరులకు దేశాలు రెడ్‌కార్పెట్



**జనంసాక్షి:** మనలో చాలామంది ఇతర దేశాల పౌరసత్వం పొంది అక్కడే స్థిరపడాలనుకుంటారు. అయితే ఇది మధ్యతరగతి వారికి కొంత కష్టం కావొచ్చుకానీ, ధనవంతులకు మాత్రం సులువే. అందుకు అనుగుణంగా ప్రస్తుతం చాలా దేశాలు వాటి సిటిజన్‌షిప్ నియమాల్లో మార్పులు తీసుకొస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికార పీఠాన్ని అధిరోహించిన తర్వాత మొన్నామధ్య ఆ దేశ పౌరసత్వం పొందాలంటే గోల్డ్‌కార్డు వీసా తీసుకోవాలని దాన్ని ప్రదర్శించారు. నిన్నటికినిన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కొత్త రకం గోల్డెన్ వీసా పథకాన్ని ప్రారంభించింది. కొన్ని షరతులతో నామినేషన్ విధానంలో ఈ వీసాను త్వరలో జారీ చేయనుంది. డబ్బు కడితే ఆయా దేశాల పౌరసత్వం కార్డు మీ జేబులో ఉంటుంది. ఈ లిస్ట్‌లో కేవలం యూఎస్, యూఏఈలు మాత్రమే కదండోయ్.. ఇంకా చాలా దేశాలే ఉన్నాయి. ప్రధానంగా ఏయే దేశాలు తమ పౌరసత్వం కోసం ఎలాంటి నిబంధనలు పెట్టాయో తెలుసుకుందాం.

**యూఏఈ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కొత్త రకం గోల్డెన్ వీసా పథకాన్ని ప్రారంభించింది. కొన్ని షరతులతో నామినేషన్ విధానంలో ఈ వీసాను త్వరలో జారీ చేయనుంది. లక్ష అరబ్ ఎమిరేట్స్ దినార్లు (సుమారు రూ.23.3 లక్షలు) ఫీజు చెల్లిస్తే జీవితకాలం వర్తించే వీసా అందజేస్తుంది. ఇప్పటిదాకా దుబాయ్‌లో గోల్డెన్ వీసా పొందాలనుకునే భారతీయులు రూ.4.66 కోట్ల విలువైన ఆస్తిని కొనుగోలు చేసి ఉండాలి. లేదా వ్యాపారంలో భారీగా పెట్టుబడి పెట్టి ఉండాలి. ఇవేమీ అవసరం లేకుండానే కేవలం ఫీజుతోనే వీసాను అందజేసేందుకు ఉద్దేశించిన ఈ విధానంలో వచ్చే మూడు నెలల్లో కనీసం 5 వేల మంది భారతీయులు దరఖాస్తు చేసుకునే అవకాశముందన్నది దుబాయ్ ప్రభుత్వ వర్గాల అంచనా. పథకం పైలట్ ప్రాజెక్టు కోసం భారత్‌తోపాటు బంగ్లాదేశ్‌ను ఎంపిక చేసింది. గోల్డెన్ వీసా కావాలనుకునే వారు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న రయాద్ గ్రూప్ కార్యాలయాలను సంప్రదించాల్సి ఉంటుంది. లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆ కంపెనీ ఎండీ రయాద్ కమాల్ అయూబ్ చెప్పారు. దరఖాస్తుదారుల పూర్తి వివరాలు, మనీ లాండరింగ్ కేసులు, నేర చరిత్రతోపాటు సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలిస్తామన్నారు. అన్నీ ఓకే అయితేనే ఆ దరఖాస్తును ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. వీసా జారీపై తుది నిర్ణయం ప్రభుత్వమే తీసుకుంటుందని వివరించారు.

**యూఎస్ఏ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఐదు మిలియన్ డాలర్ల(సుమారు రూ.44 కోట్లు) విలువైన కొత్త గోల్డ్ కార్డు వీసాలు ప్రారంభించింది. సంపన్న విదేశీయులకు గోల్డ్ కార్డులను అందించడానికి ట్రంప్ ఈ కొత్త ప్రణాళికను ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రవేశపెట్టారు. ఇది వారికి యూఎస్ రెసిడెన్సీ, పౌరసత్వానికి అవకాశం కల్పిస్తుంది. దాంతోపాటు అమెరికా ఖజానాకు ట్రిలియన్ల ఆదాయాన్ని సృష్టించగలదని, ఇది దేశ రుణాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. కొత్త గోల్డెన్ కార్డు కొంత వరకు గ్రీన్ కార్డు మాదిరి వెసులుబాటు అందిస్తున్నా ప్రధానంగా సంపన్నులపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. అమెరికాలో పెట్టుబడిదారుల కోసం 35 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన వీసా(ఈబీ-5 వీసా) పాలసీని ట్రంప్ మార్చాలని యోచించారు. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులకు 'గోల్డ్ కార్డ్' వీసాను మంజూరు చేశారు. ఈ వీసాను ఐదు మిలియన్ డాలర్ల(సుమారు రూ.44 కోట్లు)తో పొందాల్సి ఉంటుంది. యూఎస్ సిటిజన్?షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్?సీఐఎస్) వెబ్‌సైట్ ప్రకారం, ఈబీ-5 వీసా విధానాన్ని ఉద్యోగ కల్పన-విదేశీ పెట్టుబడిదారుల మూలధన పెట్టుబడుల ద్వారా యూఎస్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి 1990లో కాంగ్రెస్? ఆమోదించింది. 2021 సెప్టెంబరు నుంచి 2022 సెప్టెంబరు 30వ తేదీ వరకు దాదాపు 8వేల మంది ఈ వీసాలను పొందారు.

**జన్మతః పౌరసత్వాన్ని గుర్తించరు..**

ఈబీ-5 ద్వారా పెట్టుబడిదారులు, వారి జీవిత భాగస్వాములు.. 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అవివాహిత పిల్లలు నాన్-టార్గెటెడ్ ఎంప్లాయిమెంట్ ఏరియా (టీఈఏ) ప్రాజెక్టులో 1.8 మిలియన్ డాలర్లు లేదా టీఈఏ ప్రాజెక్టులో కనీసం 8,00,000 డాలర్లు పెట్టుబడి పెడితే శాశ్వత నివాసానికి అర్హులు. అయితే, ఈ వీసా విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని అధికారులు గుర్తించారు. దాంతో రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత జన్మతః పౌరసత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చి వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని తమ ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదని ట్రంప్ తెలిపారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతోంది.

సింగపూర్ గోల్డెన్ వీసా

వ్యాపార అవకాశాలు, అధిక జీవన నాణ్యతను కోరుకునే అధిక నికర విలువ కలిగిన వ్యక్తులకు సింగపూర్ గమ్యస్థానంగా తోస్తుంది. సింగపూర్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ (జీఐపీ) ద్వారా భారీ పెట్టుబడులు పెట్టేవారికి పౌరసత్వం కల్పిస్తున్నారు. దేశంలో శాశ్వత ఉనికిని చాటుకోవాలనుకునే అల్ట్రా-హైనెట్‌వర్త్ ఇండివిద్యువల్స్ (యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) కోసం ఈ వీసా ప్రోగ్రామ్ రూపొందించారు. ఈ వీసా ప్రాసెసింగ్ సమయం సాధారణంగా 9-12 నెలలుగా ఉంటుంది. జీఐపీలో పౌరసత్వం పొందాలంటే కనీసం 10 మిలియన్ సింగపూర్ డాలర్లు(రూ.67 కోట్లు) పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. జీఐపీకు అర్హత పొందాలంటే దరఖాస్తుదారులు బిజినెస్ లేదా ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్‌లో నిరూపితమైన ట్రాక్ రికార్డ్ కలిగి ఉండాలి. టెక్, హెల్త్‌కేర్, లాజిస్టిక్స్ లేదా ఫైనాన్స్ వంటి ఆమోదించబడిన రంగాల్లో ఒకదానిలో బిజినెస్ చేస్తుండాలి.

**పౌరసత్వం ఎప్పుడు వస్తుందంటే..**

గ్లోబల్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ కింద పర్మినెంట్ రెసిడెన్సీ (పీఆర్) హోదా పొందిన రెండేళ్ల తర్వాత, దరఖాస్తుదారులు ప్రత్యేకంగా సింగపూర్ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ ప్రక్రియలో కీలకమైన షరతు ఉంది. సింగపూర్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదు. అందువల్ల ఆ దేశ పౌరసత్వం పొందడానికి దరఖాస్తుదారులు తమ ప్రస్తుత పౌరసత్వాన్ని వదులుకోవాలి.

**ప్రయోజనాలు:** సింగపూర్ గ్లోబల్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ పెట్టుబడిదారులకు అందించే వీసా ఉంటే 190కి పైగా దేశాలకు ప్రత్యేకంగా వీసా లేకుండా ప్రయాణించవచ్చు. సింగపూర్‌లో గరిష్టంగా 24% వరకు మాత్రమే వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రపంచ స్థాయి వైద్యం, విద్య, ఉన్నత జీవన ప్రమాణాలకు సింగపూర్ కీలకంగా మారింది.

**యూకే:** యూకేలో ఈ గోల్డ్‌కార్డ్ వీసాను అధికారికంగా ఇన్నోవేటర్ ఫౌండర్ వీసాగా పిలుస్తారు. పెట్టుబడిదారులను, ప్రతిభావంతులైన ఆకర్షించడానికి, ఆర్థిక వ్యవస్థను పెంచడానికి యూకే ప్రయత్నాల్లో భాగంగా 2020లో ఈ వీసాను ప్రవేశపెట్టింది. ఇది యూకేలో వ్యాపారం చేయాలనుకునే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంది. ఈ వీసా 3 సంవత్సరాలు చెల్లుబాటు అవుతుంది. తర్వాత శాశ్వత నివాసానికి ఇండెఫినెట్ లీవ్ టు రిమేన్(ఐఎల్ఆర్) కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఐఎల్ఆర్ ప్రక్రియలో దరఖాస్తుదారులు కనీసం 5 సంవత్సరాలు (ఇన్నోవేటర్ ఫౌండర్ వీసాపై గడిపిన సమయంతో సహా) యూకేలో నివసించినట్లు రుజువు చేయాలి. ఇతర నివాస, ఆదాయ ప్రమాణాలను చేరుకోవాలి. వ్యాపారంలో కనీసం 50000 పౌండ్లు(రూ.58,29,000) పెట్టుబడి పెట్టాలి.


**ఈ వీసాకు అర్హతలు:** ఇన్నోవేటర్ ఫౌండర్ వీసాకు అర్హత సాధించడానికి దరఖాస్తుదారులు గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఆమోదం పొందాలి. యూకే ప్రభుత్వం గుర్తించిన బిజినెస్ ఇంక్యుబేటర్, ఇన్వెస్టర్ ద్వారా ఆమోదం పొందాలి. మీ వ్యాపార ఆలోచన సృజనాత్మకమైనదని, ఆచరణీయమైనదని ఆ ఈ సంస్థ ధ్రువీకరించాలి. దరఖాస్తుదారులు బీ2 స్థాయి ఇంగ్లిష్ (సీఈఎఫ్ఆర్ స్కేల్) కలిగి ఉండాలి. ఇది అప్పర్ ఇంటర్మీడియట్ నైపుణ్యానికి సమానం. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టెస్ట్ ద్వారా దీన్ని నిరూపించవచ్చు.

## అంతా ఫేక్.. నమ్మొద్దు!




యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ప్రభుత్వం కొత్త రకం గోల్డెన్ వీసా పథకాన్ని ప్రారంభించినట్లు వచ్చిన వార్తలపై అక్కడి ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. కొన్ని షరతులతో నామినేషన్ విధానంలో ఈ వీసాను త్వరలో జారీ చేయనున్నట్లు వచ్చిన కథనాల్లో వాస్తవం లేదని యూఏఈ ప్రభుత్వం అధికారికంగా వివరణ ఇచ్చింది. ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ (ఐసీపీ) విభాగాలు ఈ కథనాలు పూర్తిగా ఫేక్ అని కొట్టిపారేశాయి. లక్ష అరబ్ ఎమిరేట్స్ దినార్లు (సుమారు రూ.23.3 లక్షలు) ఫీజు చెల్లిస్తే జీవితకాలం వర్తించే వీసా అందజేస్తున్నట్లు రాయద్ గ్రూప్ తెలిపింది. దాంతో చాలా అంతర్జాతీయ వార్తా సంస్థలు ఈమేరకు కథనాలు ప్రచురించాయి. ఇవికాస్తా వైరల్‌గా మారడంతో దుబాయ్ ప్రభుత్వమే రంగంలోకి దిగి స్పష్టత నిచ్చింది. ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ (ఐసీపీ) విభాగాలు ఇలా వస్తున్న కథనాలను నమ్మకూడదని తేల్చి చెప్పాయి. 'అన్ని గోల్డెన్ వీసా అప్లికేషన్‌లు అధికారిక యూఏఐ ప్రభుత్వ మార్గాలు, స్పష్టమైన విధానాల ద్వారానే ప్రాసెస్ అవ్వాలి. దరఖాస్తుదారులను నమ్మించేలా, వారి అప్లికేషన్లను ప్రాసెస్ చేయడానికి లేదా నామినేట్ చేయడానికి ఏ బాహ్య కన్సల్టెన్సీకి లేదా ఏజెన్సీకి అధికారం లేదు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, ప్రజల ఆకాంక్షలను దుర్వినియోగం చేసే సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని తెలిపింది. ఖచ్చితమైన వివరాల కోసం దరఖాస్తుదారులు అధికారిక వెబ్‌సైట్ లేదా 600 522 222లో సంప్రదించాలని కోరింది.

# యాపిల్ కొత్త సీఓఓ మనోడే..



ప్రపంచ దిగ్గజ కంపెనీ యాపిల్ కొత్తగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా భారత సంతతికి చెందిన సబీహ్ ఖాన్‌ను నియమించింది. ఇప్పటి వరకు ఈ స్థానంలో జెఫ్ విలియమ్స్ సేవలందించారు. 2015 నుంచి సీఓఓ పదవిలో ఉన్న జెఫ్ విలియమ్స్ ఇకపై కంపెనీ సీఈఓ టిమ్ కుక్‌కు రిపోర్ట్ చేస్తూ యాపిల్ వాచ్, డిజైన్ బృందాలను పర్యవేక్షించనున్నారు. ఈ ఏడాది చివర్లో విలియమ్స్ పదవీ విరమణ చేసిన తర్వాత డిజైన్ బృందం నేరుగా టిమ్‌కు నివేదిస్తుందని యాపిల్ పేర్కొంది. యాపిల్ సంస్థలో 30 ఏళ్లుగా పనిచేస్తూ, ప్రస్తుతం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఆపరేషన్స్‌గా సేవలందిస్తున్న సబీహ్ ఖాన్ ఈ నెలాఖరులో అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో 1966లో జన్మించిన ఖాన్ చదువుకునే రోజుల్లోనే సింగపూర్‌కు మకాం మార్చారు. టఫ్ట్స్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో డ్యూయల్ బ్యాచిలర్ డిగ్రీలు పొందారు. రెన్సెలీర్ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌పీఐ) నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పట్టా సాధించారు. జీఈ ప్లాస్టిక్స్‌లో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన తరువాత ఖాన్ 1995లో యాపిల్‌లో చేరారు. అప్పటి నుంచి అతను గ్లోబల్ సప్లై చైన్, సప్లయర్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్స్, ఆపరేషనల్ స్ట్రాటజీని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. యాపిల్ గ్లోబల్ స్ట్రాటజీలో కీలక మార్కెట్‌గా భారత్ ఎదుగుతున్న నేపథ్యంలో ఖాన్ ఈ పదవిని చేపట్టడం గమనార్హం. ఖాన్ భారాస నేత కేటీఆర్ స్నేహితుడు కావడంతో తన ఎక్స్ ఖాతాలో శుభాకాంక్షలు తెలిపారు.

# ఈపీఎఫ్ వడ్డీ జమ.. ఈవారమే

**జనంసాక్షి:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) సభ్యుల ఖాతాల్లో పొదుపు నిధిపై.. 2024-25 సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ జమను ఈ వారంలోనే పూర్తి చేయనున్నట్టు కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. '33.56 కోట్ల సభ్యులకు సంబంధించిన 13.88 లక్షల సంస్థల వార్షిక అకౌంట్ అప్‌డేషన్ పూర్తయింది. జులై 8 నాటికి 13.86 లక్షల సంస్థలకు చెందిన 32.39 కోట్ల సభ్యుల ఖాతాల్లో వడ్డీ జమ చేయడం ముగిసింది. అంటే ఇప్పటికే 96.51 సభ్యుల ఖాతాలకు వడ్డీ జమైంది' అని మంత్రి వివరించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సభ్యుల నిధిపై, అంతకుముందు ఆర్థిక సంవత్సరం మాదిరే 8.25% వడ్డీ రేటును ఇవ్వాలని ఈపీఎఫ్‌వో ఫిబ్రవరి 28న నిర్ణయించగా.. కేంద్ర ప్రభుత్వం మే 22న ఆమోదం తెలపడం గమనార్హం. స్టెప్ 1: ఈపీఎఫ్ఓ అధికారిక వెబ్‌సైట్ సందర్శించండి స్టెప్ 2: అవర్ సర్వీసెస్ ∩ ఫర్ ఎంప్లాయీస్ ∩ మెంబర్ పాస్‌బుక్‌కు వెళ్లండి లేదా నేరుగా లింక్‌ను క్లిక్ చేయండి. స్టెప్ 3: యూఏఎన్, పాస్వర్డ్, క్యాప్చా ఉపయోగించి లాగిన్ అవ్వండి. స్టెప్ 4: ఇక్కడ మీ అన్ని మెంబర్ ఐడీలు (మునుపటి, ప్రస్తుత కంపెనీలతో లింక్ అయినవి)కనిపిస్తాయి. స్టెప్ 5: పాస్‌బుక్ చూడటానికి ప్రస్తుత మెంబర్ ఐడీపై క్లిక్ చేయండి పాస్‌బుక్‌లో ఉద్యోగి కంట్రిబ్యూషన్, కంపెనీ కంట్రిబ్యూషన్, జమ అయిన వడ్డీ కనిపిస్తాయి. దీన్ని పీడీఎఫ్ గా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# తెలంగాణకు ఎరువుల కొరత లేకుండా సహకరిస్తాం

రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి

- అదనంగా సిఎస్సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలి
- జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీతో సమావేశం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 9 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్‌లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సంతృప్త పద్ధతిలో పౌరులం దరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి 10 వేల జనాభాకు ఒక సిఎస్సి సెంటర్ ఏర్పాటు చేయాలని 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సిఎస్సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలన్నారు.

జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభా కు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపు లను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలన్నారు. జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యూఐడి ఏఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం,జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, ఈడిఎం శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్‌పై కెటిఆర్ సవాల్ సిగ్గు చేటు



**గంభీరావుపేట, జూలై 9 (జనం సాక్షి):** కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కన్నమనేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప సలహాలు ఇచ్చే ఆలోచన లేదని విమర్శించారు. రాజ్యాంగం సృష్టించిన అసెంబ్లీని కించపరుస్తూ, అసెంబ్లీకి హాజరు కాకుండా వేదికలపై మాట్లాడుతూ కేటీఆర్ ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటని ఆరోపించారు. అసెంబ్లీకి రాకుండా విషం చిమ్మడం సరికాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో మేనిఫెస్టోలోని పథకాలను దశలవారీగా అమలు చేస్తోందని, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నేతలు కోట్లు కూడబెట్టి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపించారు. ఆ లోటును అధిగమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులందరికీ సన్న బియ్యం, ఎకరాకు 12,000 రైతు భరోసా అందించారని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేస్తోందని, కేటీఆర్ రేవంత్ రెడ్డి అవినీతి చేశారని నిరూపిస్తే చూడాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. అసెంబ్లీలో నిజాలు మాట్లాడాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డిని పలువురు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, ముస్తాబాద్ మాజీ చైర్మన్ అంజన్ రావు, సోషల్ మీడియా శంకర్, ఫాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఒరగంటి నర్సింలు, ఎయంసి డైరెక్టర్లు రాజనర్సు, యుండి అజాం, మాజీ సర్పంచులు భూమరాజం రాఘవేంద్ర రెడ్డి, పిట్ల వెంకటి, సీనియర్ నాయకులు బంగ్లా రాజు, గౌడ్ లచ్చయ్య, నుశ్రాతుల్లా హుస్సేన్, యుండి యదుల్, లక్ష్మీనారాయణ, గౌడ్ రాజశేఖర్, రాజిరెడ్డి, లక్ష్మణ్, ప్రవీణ్, ప్రసాద్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పని గంటల పెంపు సరికాదు

### సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చిన కార్మిక సంఘం నాయకులు



**పిట్లం,జూలై 9, (జనంసాక్షి) :** కార్మికుల పని గంటల పెంపు సరికాదని బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కోపిశెట్టికి వినతి పత్రాన్ని అందచేసినట్లు ఎఐసిటియూ జిల్లా అధ్యక్షుడు బుర్రెం బాల్రాజ్ తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎఐసి టియూ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారంనాడు దేశవ్యాప్త ఒకరోజు సమ్మె నిర్వహించడం జరిగింది. దేశంలో కార్మికుల హక్కుల కోసం ఎందరో అమరవీరులు తమ ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ నాలుగు కోడ్లను తీసుకోవడం జరుగుతుంది దాన్ని వ్యతిరేకిస్తూ దేశ మొత్తం ఈరోజు దేశవ్యాప్తంగా కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొనడం జరిగింది అని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు,శంకర్ వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

### మాసబ్ చెరువు కింద నాలాను

# ఒక నమూనాగా తీర్చిదిద్దుతాం



**హైదరాబాద్ :** మాసంచెరువు - దిలావరాన్ - పెద్దఅంబర్పేట చెరువులను అనుసంధానం చేసే నాలాను ఒక మోడల్ గా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. మొత్తం 7.50 కిలోమీటర్ల విస్తరించి ఉన్న ఈ నాలా పొడుగున చాలా అభివృద్ధి చెందాల్సిన పరిస్థితుల్లో.. యిప్పుడు తగిన వెడల్పుతో నాలాను నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని అన్నారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ యిలా సంబంధిత శాఖలన్నిటితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. మాసబ్ చెరువు - దిలావరాన్ చెరువుల మధ్య నాలా సరిగా లేక అనేక కాలనీలు నీట మునుగుతున్నాయనే పిర్యాదుల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డితో కలసి పలు ప్రాంతాలను బుధవారం కమిషనర్ పరిశీలించారు. మాసబ్ చెరువు - దిలావరాన్ చెరువుల మధ్య జాలికుంట పరిసరాల్లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కమిషనర్ చూసారు. జాలికుంటలో కట్టడం వల్ల సెల్లార్లోకి నీళ్లు చేరడంతో ఆగిపోయిన నిర్మాణాలను పరిశీలించారు.



# బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ విద్యాలయాలు, లో లెవెల్ బ్రిడ్జిల పరిశీలన

**బోయినిపల్లి, జూలై 09 (జనం సాక్షి) :** వేములవాడ - బోయినిపల్లి దారిలో స్తంభపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. బోయినిపల్లి మండలంలోని స్తంభపల్లి గ్రామ శివారులో అసంపూర్తిగా నిలిచిన బ్రిడ్జి పనులను బుధవారం రోజున కలెక్టర్ ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. పనులు వేగవంతం చేసి, నిరంతరం పర్యవేక్షించాలని పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డిని ఆదేశించారు. బోయినిపల్లి - కొదురుపాక దారిలో ఉన్న రెండు లో లెవల్ కల్వర్టులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీఓను ఆదేశించారు.



# అనధికారిక లేఔట్‌లు తొలగించాలి

### మున్సిపల్ స్థలాలను రక్షించాలి

- వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించండి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం

**వరంగల్ ఎంజీఎం, జూలై 9(జనంసాక్షి):** బల్దియా పరిధి లోని అనధికారిక లే ఔట్ లను గుర్తించి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో అనధికారిక లేఔట్‌లు ప్లాట్ లను కొనుగోలు. చేయకూడదని వీటి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించడానికి టౌన్ ప్లానింగ్ విభాగం వివిధ సామాజిక మాధ్యమాలు కరపత్రాలు ఫ్లెక్సీల ద్వారా అవగాహన కలిగించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీకి చెందిన ఓపెన్ ప్లాట్లు, కాంపౌండ్‌వాల్ లేని మున్సిపల్ స్థలాలు పార్కు లు, బల్దియా కు చెందిన ప్రాపర్టీలని సూచించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని, గ్రీన్ ఏరియా కు సంబంధించిన ప్రాపర్టీని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని, బల్దియా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి లో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అనధికార లేఅవుట్‌లు, ముందస్తుగా గుర్తించాలని, వర్షాకాలం నేపద్యంలో నగర వ్యాప్తంగా ఉన్న శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందించి ప్రాణ, ధన నష్టం కలుగ కుండా ఖాళీ చేయించాలని, అపార్ట్మెంట్‌లలో గల సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీనివాస్ రెడ్డి, రజిత, యెర్షాద్, ప్రశాంత్ తోపాటు టిపిఎస్‌లు టిపిబిఓలు పాల్గొన్నారు.

# రానాలో యువకుడి ఆత్మహత్యాయత్నం




**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఉదయం ఓ యువకుడు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా పట్టణంలోని నాగారం ప్రాంతానికి చెందిన మహ్మద్ జీషాన్ ను స్థానిక అరవ టౌన్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న కేసులో సారంగపూర్ వద్ద గత మూడు, నాలుగు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్నారు. దీంతో అయనను బుధవారం రిమాండ్‌కు తరలించేందుకు సిద్ధం చేస్తుండడాన్ని గమనించిన యువకుడు పోలీస్ స్టేషన్ లోని బాత్ రూంలో ఉన్న ఫినాయిల్ ను తీసుకొని తాగడంతో వెంటనే అతడిని ఎల్లమ్మ గుట్టలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం చేయించి కోలుకోవడంతో డిశ్చార్జ్ చేసినట్లు తెలిసింది. జీషాన్ ను మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకుని విచారణ రిమాండ్ వ్యవహారంలో వేధింపులకు గురిచేయడమే కారణమని బాధితుడి తండ్రి అయూబ్ ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో పోలీసుల కస్టడీలో ఉన్న ఓ యువకుడు మార్చి 11 మరణించిన విషయం మరువకముందే మరో యువకుడు ఆత్మహత్యకు యత్నం చేయడం గమనార్హం.

# బాపునగర్‌లో జోరుగా గుడుంబా అమ్మకాలు

### పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**చెన్నారావుపేట, జూలై 9 (జనం సాక్షి):** మండలంలోని బాపునగర్ గ్రామంలో జోరుగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయి. కొందరు గుట్టు చప్పుడు కాకుండా ఇళ్లలో, వ్యవసాయ బావుల వద్ద గుడుంబాను అక్రమంగా తయారు చేస్తూ గ్రామంలో అమ్మకాల ను చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు చేపట్టుతున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. గుడుంబా సేవించడం వల్ల గ్రామంలోని కొంతమంది నిత్యం మత్తులో తూగుతున్నారని కొంతమంది గుడుంబాకు బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గ్రామంలో గుడుంబా అమ్మకాలు చేపట్టకుండా చూడాలని గ్రామస్తులు, యువకులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలు పేదలకే అందాలి

### ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ జులై 9 ( జనం సాక్షి):** అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం దేగాం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం అటవీ శాఖ,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత, తాటి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగితే చూస్తూ ఊరుకోమన్నారు. పేదోడి కంట్లో కన్నీరు కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్టు తెలిస్తే సహించని అధికారులకు హెచ్చరించారు. గంగపుత్ర సభ్యులకు గంగమ్మ ఆలయ నిర్మాణం కోసం పది లక్షల ప్రొసీడింగ్ కాపీని అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పెంటన్న, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా నూతన ట్రెజరీ అధికారిగా ఎండి అన్వర్ హుస్సేన్

**జనగామ ప్రతినిధి, జులై 9(జనంసాక్షి):** జనగామ జిల్లా నూతన ట్రెజరీ అధికారిగా ఎండి అన్వర్ హుస్సేన్ (ఎఫ్. ఎ. సి) పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన అన్వర్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు.

# పథకాల లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 09 (జనం సాక్షి) :** ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, పథకాల లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, భూసేకరణ, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, భూభారతి తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ, సత్వరమే వాటిని ఆన్లైన్లో ఉప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 14 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. కాగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా నిబంధనకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజోపయోగ పనుల కోసం భూసేకరణ జరిపిన స్థలాలను ఆయా నిర్మాణాల నిమిత్తం సంబంధిత శాఖలకు అప్పగిస్తూ, పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

- మోదీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్




**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 09 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం. నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు అధ్యక్షత వహించారు. ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి. భూమయ్య లు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు, సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారని, గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాలకంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు, కనీస పెన్షన్ 9 వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగసంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం. వెంకన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# గిల్‌ను ఊరిస్తున్న పలు రికార్డులు



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఈ పర్యటనలో పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి టెస్టు టెస్టులో సెంచరీతో రాణించిన గిల్, ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్‌లో ఏకంగా రెండు ఇన్నింగ్స్‌ల్లో భారీ శతకాలతో అదరగొట్టాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ (263 పరుగులు) ఉంది. ఇక రానున్న మూడు టెస్టుల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే, గిల్ 95 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది.తొలి రెండు టెస్టుల్లోనే గిల్ 500 పరుగుల మార్క్ దాటేశాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 146.25 సగటుతో 585 రన్స్ చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండడం విశేషం. దీంతో సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో గిల్ అరుదైన రికార్డ్ బ్రేక్ చేసి, చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఓ టెస్టు సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు మంచి ఛాన్స్ ఉంది.మరో 390 పరుగులు సాధిస్తే, గిల్ బ్రాడ్‌మన్ రికార్డ్ బ్రేక్ చేస్తాడు. అలాగే ఇంకో 425 రన్స్ స్కోర్ చేస్తే, టెస్టు సిరీస్‌లో 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఈ పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మరి రానున్న మూడు టెస్టుల్లో గిల్ ప్రదర్శన ఎలా ఉండనుందో చూడాలి. అలాగే టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన భారత బ్యాటర్‌గానూ రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ గిల్ ముంగిట ఉంది. ఈ లిస్ట్‌లో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ 4 సెంచరీలతో టాప్‌లో ఉన్నాడు. గిల్ ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సెంచరీలు బాదేశాడు. ఇంకో రెండు శతకాలు నమోదు చేస్తే ఈ రికార్డు సైతం బ్రేక్ చేస్తాడు.

# మూడో టెస్ట్‌కు మార్పుతో బరిలోకి ఇంగ్లండ్!

### జోష్ టంగ్ స్థానంలో బరిలోకి జోఫ్రా ఆర్చర్

ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో రెండో టెస్ట్ ఓడిన ఇంగ్లండ్.. మరో మ్యాచ్‌కు సిద్దమైంది. గురువారం నుంచి లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో టెస్ట్‌లో టీమిండియాతో అమీతుమీ తేల్చుకోనుంది. విజయంతో ఈ సిరీస్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఘోర పరాజయం చవిచూసింది. ఈ సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దాంతో లార్డ్స్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మూడో టెస్ట్‌లో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. ఈ క్రమంలోనే తమ తుది జట్టు ఒకే ఒక మార్పు చేసింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తుది జట్టులోకి వస్తున్నట్లు ప్రకటించింది. జోష్ టంగ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ బరిలోకి దిగుతాడని పేర్కొంది. గస్ అట్కిన్సన్ రీఎంట్రీ ఇస్తాడని ప్రచారం జరిగినా.. అందులో వాస్తవం లేదని విషయం స్పష్టమైంది. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది.సుమారు నాలుగేళ్ల తర్వాత జోఫ్రా ఆర్చర్ టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను 2021 ఫిబ్రవరిలో అహ్మదాబాద్ వేదికగా భారత్‌తో ఆడాడు. ఆ తర్వాత వరుస గాయాలతో సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమయ్యాడు. జోఫ్రా ఆర్చర్ రాకతో ఇంగ్లండ్ పేస్ బలం పెరగనుంది. తొలి రెండు టెస్ట్‌ల తరహాలోనే మ్యాచ్‌కు 24 గంటల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించడం గమనార్హం.

**ఇంగ్లండ్ తుది జట్టు:** జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జెమీ స్మిత్(కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్.

# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్

## రెండో స్థానంలో జో రూట్



- గిల్ ఆల్‌టైమ్ బెస్ట్ ర్యాంక్
- 807 రేటింగ్స్‌తో ఆరో స్థానం
- టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్
- ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల

**ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది.**

భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టే శాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్ 2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు.ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్?లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్?తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్?లోకి దూసుకెళ్లాడు. రూట్?ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు.

దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు. భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.

# హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ అరెస్ట్

### ఫ్రాంచైజీని బెదిరించారని ఆరోపణలు..



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావును తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వివాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రావుతో పాటు హెచ్‌సీఏకు చెందిన ఆరుగురు సభ్యులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని జగన్‌మోహన్ రావు బెదిరించారనే విజిలెన్స్ సిఫార్స్ మేరకు సీఐడీ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వ్యవహారంలో ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ లేఖ రాయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వం.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌పై వచ్చిన అభియోగాలు వాస్తవమేనని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక నేపథ్యంలో తెలంగాణ సీఐడీ చర్యలు చేపట్టింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏకు కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతీ ఏడాది కాంప్లిమెంటరీ పాసుల కింద ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏకు 10 శాతం టికెట్లు ఇస్తోంది. అయితే మరో 20 శాతం టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు దిగాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆరోపించింది. 10 శాతం టికెట్లు తనకు వ్యక్తిగతంగా ఇవ్వాలని జగన్‌మోహన్ రావు డిమాండ్ చేసాడని, ఇబ్బందులకు గురి చేశాడని హెచ్‌సీఏకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ లేఖ లీక్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ కార్పొరేట్ బాక్స్‌కు తాళాలు కూడా వేయించారని, ఈ ఘటన తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఇలా చేస్తే హైదరాబాద్ విడిపోతామని ఆ లేఖలో సన్‌రైజర్స్ హెచ్చరించింది.

# మళ్లీ అవకాశం వస్తుందో రాదో: క్రిస్ గేల్




జింబాబ్వేతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్లో వియాన్ ముల్డర్ తాను 367 పరుగుల వద్ద ఉండగా దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ను డిక్లేర్ చేశాడు. అయితే ఈ నిర్ణయాన్ని వెస్టిండీస్ మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ తీవ్రంగా వ్యతిరేకించాడు. బ్రియాన్ లారా పేరిట అజేయంగా 400 పరుగులతో ఉన్న రికార్డును అధిగమించి, క్రికెట్ చరిత్రలో తన పేరును లిఖించుకునే అద్భుత అవకాశాన్ని ముల్డర్ కోల్పోయాడని గేల్ అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికా కెప్టెన్గా వ్యవహరి స్తున్న వియాన్ ముల్డర్, బులవాయోలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్లో 334 బంతుల్లో 367 పరుగులు సాధించాడు. రెండో రోజు లంచ్ సమయానికి దక్షిణాఫ్రికా అయిదు వికెట్ల నష్టానికి 626 పరుగులు చేసింది. లారా రికార్డును బ్రేక్ చేయడానికి ప్రయత్నించకుండా ముల్డర్ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేశాడు. ఈ నిర్ణయాన్ని గేల్.. ఓ రేడియో షోలో మాట్లాడుతూ వ్యతిరేకించాడు.

'నాకే గనక 400 పరుగులు చేసే అవకాశం వస్తే, నేను తప్పకుండా చేయడానికే ప్రయత్నిస్తా. ఎందుకంటే ఇలాంటి అవకాశాలు మళ్లీ మళ్లీ రావు. ఎప్పుడు ట్రిపుల్ సెంచరీ చేస్తామో తెలియదు. అందుకే అలాంటి అద్భుతమైన ఛాన్స్ దొరికినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ వియాన్ ముల్డర్ అలా ఆలోచించలేదు. ఆ రికార్డు బ్రియాన్ లారా పేరు మీదే ఉండాలని కోరుకున్నాడు. కానీ అది నా దృష్టిలో సరైన నిర్ణయం కాదు. నిజానికి ఆ పరిస్థితిలో అతడు కాస్త భయాందోళనకు గురై ఉంటాడు' అని గేల్ అన్నాడు. వియాన్ ముల్డర్... టెస్ట్ క్రికెట్లో ఒక ఇన్నింగ్స్లో దక్షిణాఫ్రికా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలిచాడు. ఇంతకు ముందు హషీమ్ ఆమ్లా (311) పేరిట ఉన్న రికార్డ్ను అతడు బ్రేక్ చేశాడు. ముల్డర్ చేసిన 367లి పరుగులు.. ఇప్పటి వరకు టెస్టుల్లో అయిదో అత్యధిక స్కోరు. అతడు తన ఇన్నింగ్స్ లో 49 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అలాగే ముల్డర్ కేవలం 297 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీని పూర్తి చేశాడు.

## అసలు సవాళ్లు రాబోతున్నాయి : సౌరవ్ గంగూలీ

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో నాలుగు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీతో సహా 146.25 యావరేజ్‌తో 585 రన్స్ సాధించాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 269, 161 రన్స్‌తో భారత్ 336 రన్స్ తేడాతో గెలిచి, సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ ప్రదర్శనతో ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు, రాహుల్ ద్రవిడ్ (2002లో 602 రన్స్) రికార్డును అధిగమించడానికి కేవలం 18 రన్స్ దూరంలో ఉన్నాడు. గిల్ ఫామ్‌ను ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్‌తో (1936-37 యాషెస్‌లో 810 రన్స్) పోలుస్తున్నారు. ఈ రికార్డును బద్దలు కొట్టడానికి గిల్‌కు మరో 225 రన్స్ అవసరం.

అయితే, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, జులై 8న తన 53వ జన్మదిన సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ, గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, అసలైన సవాళ్లు రాబోయే మూడు టెస్టుల్లో మొదలవుతాయని హెచ్చరించాడు.



# "గెడ్డం తెల్లబడింది, ఇంకేం ఆడమంటావ్?" విరాట్ కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. యువరాజ్ సింగ్ ఫౌండేషన్ యూవీకెన్ కార్యక్రమంలో హోస్ట్ గౌరవ్ కపూర్, కోహ్లీని రిటైర్మెంట్ నిర్ణయం గురించి ప్రశ్నించగా, "రెండు రోజుల క్రితం గెడ్డానికి కలర్ వేసుకున్నా. ప్రతి నాలుగు రోజులకు రంగు వేయాల్సి వస్తే, ఆటకు వీడ్కోలు చెప్పాల్సిన సమయమొచ్చిందని అర్థం," అని సరదాగా నవ్వించాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారంలోనే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ఊహాగానాలకు దారితీసింది.కోహ్లీ, రోహిత్ లేకుండా గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్‌లో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది. తొలి టెస్ట్‌లో ఓడినప్పటికీ, రెండో టెస్ట్‌లో గిల్ బ్యాటింగ్‌తో చారిత్రక విజయం సాధించింది. కార్యక్రమంలో క్రిస్ గేల్, గౌతమ్ గంభీర్, సచిన్ టెండూల్కర్, రవి శాస్త్రి, కెవిన్ పీటర్సన్, బ్రియాన్ లారా, ఆశిష్ నెహ్రా హాజరయ్యారు. కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో రవి శాస్త్రి కీలక పాత్రను ప్రశంసించాడు. "రవి శాస్త్రి లేకుంటే నా టెస్ట్ ఘనతలు సాధ్యం కావు. అతను నా కోసం విమర్శలను ఎదుర్కొన్నాడు. అతనిపట్ల ఎల్లప్పుడూ గౌరవం ఉంటుంది," అని చెప్పాడు. కెరీర్ ఆరంభంలో యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్‌లతో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. "బెంగళూరులో నార్త్ జోన్ టోర్నీలో యువరాజ్‌ను మొదటిసారి కలిశా. భజ్జీ, జహీర్ నాకు అండగా నిలిచారు.

# అప్పు తీర్చమన్నందుకు కేసు

### లైంగిక ఆరోపణలపై యష్ దయాళ్ వివరణ



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పేసర్ యష్ దయాళ్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఓ యువతి తన దగ్గర లక్షల రూపాయల అప్పు తీసుకుని, తిరిగి చెల్లించమని కోరగా, అసత్య ఆరోపణలతో కేసు పెట్టిందని ఆయన తెలిపారు. ఆమె తన ఐఫోన్, ల్యాప్‌టాప్‌ను దొంగిలించిందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యష్ ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉజ్వల సింగ్ అనే యువతి, యష్ దయాళ్ తనను పెళ్లి పేరుతో మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకుని, శారీరకంగా, మానసికంగా వేధించాడని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసింది. గత ఐదేళ్లుగా తనను వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు ముఖం చాటేశాడని, ఇతర అమ్మాయిలతో కూడా సంబంధాలు కలిగి ఉన్నాడని ఆరోపించింది. చాటింగ్ స్క్రీన్‌షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డులతో సహా ఆధారాలు తన దగ్గర ఉన్నాయని, రిలేషన్‌లో ఉన్నప్పుడు డబ్బులు తీసుకున్నట్లు ఆమె పేర్కొంది. పోలీసులు పట్టించుకోకపోవడంతో సీఎంఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సీఎంఓ ఆదేశాలతో పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద యష్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. యష్ దయాళ్ తన ఫిర్యాదులో, 2021లో ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతితో పరిచయమైనట్లు, ఆమె కుటుంబ సభ్యుల చికిత్స, షాపింగ్ కోసం లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు తెలిపారు. అప్పు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు తన ఐఫోన్, ల్యాప్‌టాప్‌ను దొంగిలించిందని, ఆమెతో పాటు ఆమె కుటుంబంలో ఇద్దరిపై, మరికొందరిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఆధారాలు తన దగ్గర ఉన్నాయని, ఈ కేసును చట్టపరంగా ఎదుర్కొంటానని యష్ దయాళ్ పేర్కొన్నారు.




# బడ్జెట్ పాఠశాలల గొంతు నులిమేస్తున్న కార్పొరేట్ భూతం

## కనుమరుగవుతున్న బడ్జెట్ స్కూళ్లు

**కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీపై విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటూ, ఆకర్షణీయ భవనాలు చూపించి విద్యార్థులను ఆకట్టుకుంటారు. కానీ, చేరిన తర్వాత తరగతులు వేరే బ్రాంచ్‌లలో నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు కూడా ఏజెంట్లుగా మారి, ఒక్కో విద్యార్థి అడ్మిషన్‌కు 20 వేల వరకు తీసుకుంటూ, లక్షల్లో కమీషన్లు గడిస్తున్నారు. ఈ కార్పొరేట్ సంస్థలు తమ కళాశాలల్లోనే బీఈ, బీటెక్, ఐఏఎస్ ర్యాంకులు వస్తాయని నమ్మబలికి, లేని ర్యాంకులను తమవేనని మభ్యపెడుతూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ విధమైన మోసాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి.**

**ఖమ్మం, (జనం సాక్షి) :**

ఖమ్మం జిల్లాలో విద్యావ్యవస్థ చాలావరకు భ్రష్టు పట్టిపోతుంది. దీనికి కారణం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకే పర్మిషన్‌తో వీధికొక బ్రాంచ్ ఏర్పాటు చేస్తూ బడ్జెట్ పాఠశాలలను గొంతు నులిమి చంపేస్తున్నా యి. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశాక ఈ కార్పొరేట్ భూతం తన పైశాచిక కోరలు చాస్తో ంది. మొదట తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాసంస్థలు కల్పించే అబద్ధాలు, ప్రకటనలకు ఆకర్షితులై తమ పిల్లలను స్కూల్లో చేర్పించి న తర్వాత వారి నుండి అనేక రకాల ఫీజుల రూపంలో రక్తాన్ని పిలుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అవి కనిపించవు. అసలు అంతంత ఫీజులతో కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏమి బోధిస్తున్నారో తనిఖీ చేసి పరిశీ లించే తీరిక కూడా విద్యాశాఖ అధికారులకు లేకపోవడం విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టేందుకు మరొక కారణంగా కనిపిస్తోంది.

**ఖమ్మాన్ని కమ్మేసిన కార్పొరేట్**

ఖమ్మం జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు లెక్కకు మించి పుట్టుకొచ్చాయి. వీటితోపాటు ఆర్థిక పరిపుష్టి కలిగిన కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజలను దోచుకోవడమే పరమావధిగా ఏకతాటి పైకి వచ్చి పనిచేస్తున్నాయి. ఈ కార్పొరేట్ భూతం తొలుత గ్రామ స్థాయిలోకి పిఆర్ఓలను నియమించుకొని విద్యార్థుల తల్లిదండ్రుల ను ఏమార్చి దొంగ ప్రకటనలతో లేని సౌకర్యాలు చూపిస్తూ ఆకట్టుకుంటున్నాయి. జిల్లాలోని ప్రతి గ్రామానికి తమ బస్సు పంపిస్తూ విద్యార్థులను తమ విద్యాసంస్థల్లో చేర్పించుకుంటున్నారు. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రమైన ఖమ్మంతోపాటు, ప్రముఖ గ్రామాల్లో నిర్మించి తక్కువ ఖర్చుతో విద్యను అందించే బడ్జెట్ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నాయి. ఇలా నిర్వీర్యం చేయడమే కాకుండా మరో అడుగు ముందుకేసి ఆ ప్రైవేట్ పాఠశాలలను తమ బ్రాంచ్ లుగా మార్చుకుంటున్నాయి.

**పర్మిషన్ ఒకటి.. నడిచే స్కూల్ మరొకటి**

కార్పొరేట్ విద్యాసంస్థలు ఒకచోట పర్మిషన్ తీసుకొని అనేక బ్రాంచ్ లను విస్తరిస్తున్నాయి. మొదటగా విద్యార్థుల ప్రవేశాలు లేకుండా బడ్జెట్ స్కూళ్లను దెబ్బతీసి ఆ తర్వాత వాటినే తమ బ్రాంచ్‌లుగా మార్చుకుంటున్నాయి. దీని ఫలితంగా ఆ చుట్టుపక్కల ఉన్న మరికొన్ని బడ్జెట్ పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి దాపురిస్తోంది. లేనిది ఉన్నట్టు చూపించి ప్రచార ప్రకటనలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల ఆకర్షితులవుతున్నారు. దానిలో చేరిన తర్వాత అర్థమవుతుంది వాటి నిజ స్వరూపం. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయి చేసేదేమీ లేక అక్కడే చదివిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆశను ఈ కార్పొరేట్ విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు క్లోజ్ అంటూ బోర్డులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నాయి. దొడ్డి దారిన ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ ప్రవేశాలు కల్పిస్తూ విద్యార్థులను నిలువునా దోచుకుంటున్నాయి. తాము ఏమి చేసినా ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేదని ఇష్టం వచ్చినట్లు విద్యా వ్యవస్థను ఆగం చేస్తున్నాయి. వీరిని నియంత్రించే దిక్కు లేకుండా పోయింది. బడ్జెట్ పాఠశాలల నిర్వీర్యం జరుగుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెరుగుతోంది. కార్పొరేట్ భూతాన్ని అరికట్టని పక్షంలో భవిష్యత్తులో ఎల్ కే జీ చదవాలన్నా రెండు లక్షల రూపాయలు ఫీజు కట్టే దుస్థితి తీసుకొస్తాయి. దీనిపై ముగ్గురు మంత్రులు దృష్టిసారించి ప్రత్యేక కార్యాచరణతో కార్పొరేట్ భూతాన్ని అరికట్టి జిల్లా ప్రజలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించాల్సిన బాధ్యత వారిపై ఉంది.

# అతిత్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ మోదీ కిట్స్

- ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్... మోదీ స్ఫూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీ
- బండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం
- నెల రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సైకిళ్ల పంపిణీ పూర్తి చెస్తా. కేంద్ర మంత్రి సంజయ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 09 (జనంసాక్షి) :**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా 20 వేల సైకిళ్లను కొనుగోలు చేసిన బండి సంజయ్, వీటిని దశలవారీగా పంపిణీ చేస్తున్నారు. తొలుత కరీంనగర్ టౌన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ నాయకులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు డి. శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో సమాజ సేవ కోసం ఈ సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనతో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఇవి ప్రభుత్వ నిధులు కాకుండా కార్పొరేట్ సంస్థల CSR నిధులతో కొనుగోలు చేసినవని చెప్పారు. తాను పేదరికంలో పెరిగిన వ్యక్తిగా విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి 2025-26లో 1.28 లక్షల కోట్లు కేటాయించిందని, గత 11 ఏళ్లలో 8 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని, జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో విద్యను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. నెల రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేస్తామని, త్వరలో 'మోదీ కిట్స్' కూడా అందజేస్తా మని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని కోరారు.టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఇతర ప్రజా ప్రతినిధులకు ఆదర్శమని, మోదీ, బండి సంజయ్‌లు పేదరికం నుంచి ఎదిగిన వారని, సిన్సియర్‌గా చదివితే లక్ష్యాలు సాధించవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సైకిల్‌ను విద్యార్థుల మొదటి ఆస్తిగా అభివర్ణించి, ఇది సమయం, రవాణా ఖర్చు ఆదా చేస్తుందని, ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు స్వయం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ కార్యక్రమాన్ని గొప్పగా కొనియాడి, సైకిళ్లను జాగ్రత్తగా ఉపయోగించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ఆలోచనను బండి సంజయ్ మొదట పంచుకున్నారని, విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించే ఈ కార్యక్రమం గొప్పదని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని సైకిళ్లు విద్యార్థులకు సమయం, ఖర్చు ఆదా చేస్తాయని, బండి సంజయ్‌కు తల్లిదండ్రులు, విద్యార్థులు రుణపడి ఉంటారని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
10 జూలై 2025

# కృష్ణానగర్ ముంపు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణానగర్ ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, డీసీ జాకియా సుల్తానా పర్యటించారు. ఈ సందర్భంగా పూర్ణ టిఫిన్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో వీధుల్లో పేరుకుపోయిన బురద నీటితో కలుగుతున్న అసౌకర్యంపై స్థానికుల ఫిర్యాదులను పరిశీలించారు. అపరిష్కృత సమస్యగా మారిన కృష్ణానగర్ చిన్నపాటి వర్షాలకే బురద గుంటగా మారుతున్నది. లోతట్టు ప్రాంతం కావడంతో చిన్న వర్షానికే వరదలో మునుగుతోంది. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, హైలం కాలనీ మీదుగా వచ్చే వరద నీరు ఒకవైపు.. వెంకటగిరి నుంచి ప్రవహించే వర్షం నీరు మరోవైపు కృష్ణానగర్‌ని ముంచెత్తుతున్నాయి. అయితే, వెంకటగిరి అజయ్ బార్ నుంచి కృష్ణానగర్ వరకు ఈ వరద నీటి కాలువపై వ్యాపారాలకు, నివాసాలకు సంబంధించిన ర్యాంపులు, మెట్లు ఆక్రమణలతో నాలా మూసుకుపోవడంతో పూడికతీత కష్టసాధ్యంగా మారిపోయింది. దీంతో గత 20 సంవత్సరాలుగా సిల్ట్, మట్టి, ఇతర వ్యర్థాలు పేరుకుపోయిన వాటర్ డ్రైన్ నుంచి వరద ప్రవాహం బయటికి వెళ్లలేక అక్కడే నిలిచిపోతుంది. కృష్ణానగర్ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పోలీస్ బెటాలియన్ నుంచి కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, పోచమ్మ టెంపుల్ మీదుగా ప్రధాన రహదారి దాటి ఎల్ఎన్నగర్ నాలాలో కలిసేలా బాక్స్ టైప్ డ్రైన్ నిర్మాణం చేపట్టినప్పటికీ ప్రధాన రోడ్డు మార్గం తవ్వకం విషయంలోపై.. మెట్రో రైల్, కింద అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్, వాటర్ లైన్స్ వంటి అడ్డంకులతో పాటు ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ అనుమతుల మూలంగా బాక్స్ డ్రైన్ నిర్మాణం తుది దశలో నిలిచిపోయింది. దీంతో కృష్ణానగర్ వరదనీటి సమస్యకు పరిష్కారం లభించలేదు. ప్రభుత్వం మారిన తర్వాత సమస్య పరిష్కారం కాలేదు సరికదా.. నేతల పాదయాత్రలకు.. శిలాఫలకాల ఆవిష్కరణలకు కృష్ణానగర్ వేదికగా మారిపోయింది. ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.75 లక్షలతో సివరేజి లైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా అదీ రోడ్డు కటింగ్ అనుమతుల కోసం ఆగిపోయింది. దీంతో అటు డ్రైనేజీ, మురుగు నీటితో కలిసిన వరద ప్రవాహం స్థానికులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుంది. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇక్కడ పర్యటించిన నేపథ్యంలో ఇప్పటికైనా అడుగు ముందుకు పడుతుందా? అని స్థానికులు ఎదురు చూస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని నాలాల్లో కలిపే సామర్థ్యం లేని స్ట్రామ్ వాటర్ డ్రైన్లు పూర్తిగా ప్రక్షాళన చేయనంత కాలం కృష్ణానగర్ వాసుల వరద కష్టాలు తీరేలా లేవు. ఈ దిశగా హైడ్రా అడుగులు వేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

### ప్రియాంకతో డికె శివకుమార్ భేటీ



**న్యూఢిల్లీ, జూలై9 (జనంసాక్షి) :** సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఇరువురూ బహిరంగంగా చెబుతున్నప్పటికీ పార్టీ వర్గాల్లో మాత్రం రొటేషనల్ చీఫ్ మినిస్టర్ ఒప్పందంపై ఎడతెగని చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉంది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఆసక్తి ఉంది

### పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం

### బిజెపి మహిళానేత మాధవీలత



**హైదరాబాద్, జూలై9 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణమైనా కట్టుబడి పనిచేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెల్లడం సరికాదన్నారు. సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు- వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ ఇటీవల అనార్యోగంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.





# రాజస్థాన్‌లో కుప్పకూలిన జెట్

### ఇద్దరు పైలెట్లు దుర్మరణం

**జయపుర, జూలై9 (జనంసాక్షి) :** రాజస్థాన్ లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ ఫైలెట్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంటపొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఇద్దరు పైలెట్ల మృతదేహాలను కనుగొన్నారు. బుధవారం మధ్యాహ్నం 1:32 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. జాగ్వార్ ప్రమాదాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ధృవీకరించింది. రాజస్థాన్ లోని చురు సమీపంలో సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న ఐఏఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలిందని ఇద్దరు పైలట్లు- మరణించారని, పౌర ఆస్తికి ఎలాంటి నష్టం కలుగలేదని ఐఏఎఫ్ ప్రమాదం వల్ల మరణించిన పైలట్ల కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించింది. రాజస్థాన్ లో ఐఏఎఫ్ పలు వైమానిక స్థావరాలను నిర్వహిస్తోంది. జోధ్ పూర్, బికనీర్ లో ప్రధాన స్థావరాలు ఉన్నాయి. పంటపొలాల్లో జాగ్వార్ ఫైలెట్ జెట్ పెద్ద శబ్దంతో కుప్పకూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వారే పరుగుపరుగున ప్రమాద స్థలానికి వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు. ఐదు నెలల్లో కుప్పకూలిన ఐదో జాగ్వార్ జెట్ ఇది. మార్చ్ 7న అంబాలాలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక సమస్యతో జాగ్వార్ కూలిపోయింది. పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఏప్రిల్ 2న గుజరాత్ లోని జామ్ నగర్ సమీపంలో జాగ్వార్ ట్విన్- సీటర్ -ట్రైనర్ విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లలో ఒకరు చనిపోగా,మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఐఏఎఫ్ ఐదు ప్రమాదాలను చూసింది. మొదట ఫిబ్రవరి 6న గ్వాలియర్ నుంచి బయలుదేరిన మిరాజ్ 2000 విమానం మధ్యప్రదేశ్ శివపురి సమీపంలో కూలిపోయింది. ఇద్దరు పైలెట్లు- సురక్షితంగా బయటపడ్డారు. మార్చ్ 7న అంబాలా జాగ్వార్ ప్రమాదం జరిగిన రోజునే, తూర్పు సెక్టార్ లోని బాగ్డోగ్రా ఎయిర్ బేస్ వద్ద ఏఎన్- 32 కార్గో విమానం ప్రమాదానికి గురైంది. తరచు విమాన ప్రమాదాల ఆందోళన కలిగిస్తున్నాయి. 2017-2022 మధ్య 20 యుద్ధవిమానాలు కూలిపోయాయని, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు ఒక రవాణా విమానం కూలిపోయిందని గత డిసెంబర్ లో పార్లమెంటుకు ప్రభుత్వం సమర్పించిన నివేదికలో పేర్కొంది.

# కష్టపడి చదవి పైకి వచ్చా

### మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి

### పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జూలై9 (జనంసాక్షి) :** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

# మహిళపై ముగ్గురు అత్యాచారం

### ఇంట్లోని ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ చోరీ

**బెంగళూరు (జనంసాక్షి) :** ముగ్గురు వ్యక్తులు ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలని బలవంతం చేశారు. ఆమె మొబైల్ ఫోన్ లాక్కున్నారు. ఆ తర్వాత ఇంట్లో ఉన్న ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ చోరీ చేశారు. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. పరప్పన అగ్రహార ప్రాంతం సమీపంలో ఒక మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రెండు రోజుల కిందట స్నేహితుడు, మరో ఇద్దరు వ్యక్తులు కలిసి తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తనను బెదిరించి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, బెట్టింగ్ యాప్‌లో పందెం కోసం వినియోగించారని ఫిర్యాదులో పేర్కొంది. తన మొబైల్ ఫోన్ లాక్కున్నారని, అలాగే తన ఇంట్లోని ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ ఎత్తుకెళ్లారని ఆరోపించింది. కాగా, ఆ మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఆమె ఆరోపణల్లో నిజానిజాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కొంతమంది అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

# నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు

**చెన్నై, జూలై9 (జనంసాక్షి) :** డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

# ఏసీబీ వలలో మహిళా అధికారి

### 8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్, జూలై9 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

### వివిధ సంస్థలకు మెయిళ్లు పంపడంపై సిఎం సీరియస్

### విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి



**అమరావతి, జూలై 9 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ- ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

# పార్లమెంట్ సమావేశాల సందర్భంగా దేశ వ్యాప్త ఆందోళనలు

### సార్వత్రిక సమ్మె ర్యాలీ లో యస్‌కెయం రాష్ట్ర కన్వీనర్ ల పిలుపు




**హైదరాబాద్ (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోకపోతే దేశ వ్యాప్త మహోద్యమం తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (యస్ కె యం) రాష్ట్ర కన్వీనర్లు టి సాగర్,పశ్య పద్మ,విస్సా కిరణ్, మండల వెంకన్న, భాస్కర్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లు హెచ్చరించారు. బుధవారం సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగిన ర్యాలీలో వారు మాట్లాడుతూ.. మన దేశంలో వ్యవసాయాన్ని నాలుగు కార్పొరేట్ కంపెనీలు మన దేశ వ్యవసాయ రంగాన్ని శాసిస్తున్నాయని, విత్తనాలు, పురుగు మందులు ఆ కంపెనీల గుత్తాధిపత్యంలో (46శాతం) బంధీ అవుతున్నాయని విమర్శించారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందులో కౌలు రైతులు, కూలీలు, ఆదివాసీలు, మహిళా రైతులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ, స్వామినాథన్ కమిటీ సిఫారులను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతుంటే, ఆ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించిందన్నారు. మరోవైపు విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించే క్రమంలో కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించాలని బీజేపీ పట్టుబడుతున్నదని విమర్శించారు. ఒక్కొక్క మీటర్‌కు రూ. 8వేల నుంచి 12 వేల భారం రైతులపై పడుతున్నదని చెప్పారు. దీంతో రైతులపై అదనపు భారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు నిర్ణయించడంలో రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నదని విమర్శించారు. ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపించి, మద్దతు ధరలు నిర్ణయించడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందని గుర్తు చేశారు. వాటికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 380 రోజులపాటు సమరశీల ఉద్యమం జరిగిందన్నారు. కేంద్రం దిగొచ్చి ఆ చట్టాలను రద్దు చేయడంతోపాటు రైతులకు క్షమాపణ చెప్పిందన్నారు. ఉద్యమంలో 736 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక దేశాల రైతులకు, ఇండియా రైతులకు సబ్సిడీలు ఇవ్వడంతో రైతుల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్ రావు,పి జంగారెడ్డి,సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు శివ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బొప్పని పద్మ, రైతు సంఘాల నాయకులు డిజి నరేంద్ర ప్రసాద్, మామిడాల బిక్షపతి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370